
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారం


Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 266 విశాఖపట్నం, 08 ఆగస్టు 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## చైర్మన్ పదవి సంతృప్తినిచ్చింది : వైవి



**తిరుపతి, (విశాఖ సమాచారమ్):** తిరుమల తిరుపతి దేవస్థానముల ధర్మ కర్తల మండలి అధ్యక్షునిగా తాను పనిచేసిన నాలుగేళ్లలో ఎక్కువమంది సామాన్య భక్తులకు శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దర్శనం కల్పించేందుకు ఎల్1, ఎల్2, ఎల్3 టికెట్లు రద్దు చేయడం, సామాన్యులకు స్వామివారి తొలి దర్శనం కల్పించేందుకు విఐపి బ్రేక్ సమయాన్ని మార్చుతూ తీసుకున్న నిర్ణయాలు అత్యంత సంతృప్తినిచ్చాయని టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి చెప్పారు. తిరుమల దర్శనానికి వచ్చే సామాన్య భక్తులకు వసతి, ఇతర సదుపాయాలు మెరుగుపరచడం కోసం అనేక నిర్ణయాలు తీసుకున్నామని, అయితే, ఈ రెండు నిర్ణయాలు మాత్రం ఎప్పటికీ మరువలేనివని తెలిపారు. నాలుగేళ్ల పాటు చైర్మన్‌గా పనిచేసే అదృష్టం ప్రసాదించిన శ్రీవేంకటేశ్వర స్వామివారికి, తనకు అవకాశం ఇచ్చిన వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి, తన వెన్నంటి ఉన్న ధర్మకర్తల మండలి సభ్యులు, ఈవో ఎవి.ధర్మారెడ్డి, జెఈవోలు శ్రీమతి సదా భార్గవి, వీరబ్రహ్మం, ఇతర అధికారులు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన ఛైర్మన్‌గా నియమితులైన భూమన కరుణాకర్‌రెడ్డి అనుభవం టీటీడీ అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన చెప్పారు. టీటీడీ ధర్మకర్తల మండలి చివరి సమావేశం సోమవారం తిరుమల అన్నమయ్య భవనంలో ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అధికారులు ఛైర్మన్ నాలుగేళ్ల పదవీకాలంలో తీసుకున్న ముఖ్యమైన

(మిగతా 2లో)

## ఢిల్లీ ఎయిమ్స్‌లో అగ్నిప్రమాదం



ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లోని ఎమర్జెన్సీ వార్డులో సోమవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం జరిగింది. 12 గంటల సమయంలో.. ఎయిమ్స్ నాలుగో అంతస్తుల నుంచి మంటలు చెలరేగాయి. ఈ అంతస్తులోని ఎండోస్కొపిక్ ఎమర్జెన్సీ వార్డులో మొదటగా మంటలు వచ్చాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలికి చేరుకున్నాయి.

ఘటన జరిగిన గంట తర్వాత మంటలు అదుపులోకి వచ్చినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. ప్రధాన భవనంలోని రెండో అంతస్తులో ఈ ఘటన జరిగినట్లు పేర్కొంది. ఎండోస్కోపీ గదిలో మరియు రోగులందరినీ ఖాళీ చేయించారని నివేదికలు చెబుతున్నాయి. ఎయిమ్స్ ఎమర్జెన్సీ వార్డు నుండి ఉదయం 11.54 గంటలకు అగ్నిమాపక కాల్ వచ్చిందని, మంటలను ఆర్పేందుకు మొత్తం 8 ఫైర్ టెండర్లు నిమగ్నమై ఉన్నాయని ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ అతుల్ గార్గ్ తెలిపారు.

ఆరు ఫైరింజన్లతో మంటలు అదుపులోకి తెచ్చినట్లు చెప్పారు.ప్రస్తుతం మంటలు అదుపులో ఉన్నాయని, సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని డీఎఫ్ఎస్ తెలిపింది. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో రోగులు పరుగులు తీశారు. ఎలాంటి ప్రాణ నష్టం

(మిగతా 2లో)

## రాజాం వీధులలో అర్ధరాత్రి క్షుద్రపూజలు

విజయనగరం జిల్లా రాజాంలో అర్ధరాత్రి క్షుద్రపూజలు కలకలం రేపాయి. ఇళ్ల మధ్యలో క్షుద్ర పూజలు చూసి జనం తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇంటినుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. పిల్లలు సైతం పాఠశాలకు వెళ్లకుండా ఇళ్లకే పరిమితమయ్యారు. ఓ మహిళ తెల్లవారు తూనే వాకిలి ఊడ్చేందుకు గేటు తీసి బయటకు రాగానే గుమ్మం ముందు ముగ్గు, పసుపు, కుంకుమ, కోడిగుడ్లు, ఎండుమిర్చి, నిమ్మకాయలు కనిపించాయి. రాజాం పట్టణంలోని అమ్మవారి కాలనీ రెండో లైన్‌లో జరిగిన ఈ క్షుద్రపూజలు పట్టణవాసులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. తెల్లవారుజామున నిద్ర లేచి ఇళ్లలో నుండి బయటకు వచ్చిన స్థానికులు క్షుద్ర పూజలను చూసి భయంతో ఇళ్లలోకి పరుగులు తీశారు. ఈ క్షుద్రపూజలు కారణంగా ఎవరికి ఎలాంటి కీడు వాటిల్లుతుందోనని ఆందోళన చెందు తున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు చేసిన ఈ క్షుద్రపూజల వల్ల తమకు ఎలాంటి హానీ కలగకూడదని

(మిగతా 2లో)

## స్వామీజీని దర్శించుకున్న ఆగమ సలహా మండలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భక్తులు భగవంతుడిని చేరేందుకు నిర్దేశించినదే ఆగమ శాస్త్రమని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆగమ సలహా మండలి సభ్యులు ధర్మం కోసం నిలబడాలని సూచించారు. దేవాదాయ శాఖ అధికారులు తప్పుదోవ పట్టించినా శాస్త్రబద్ధమైన నిర్ణయాలు మాత్రమే తీసుకోవాలని స్పష్టం చేసారు. ఆగమ సలహా మండలి చైర్మన్ వేదాంతం శ్రీనివాస అయ్యంగార్ ఆధ్వర్యంలో పలువురు సభ్యులు సోమవారం రిషికేష్ వెళ్ళి పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వామివార్లతో సమావేశమయ్యారు. ఆగమ శాస్త్ర సంబంధిత అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా స్వరూపానందేంద్ర స్వామి మాట్లాడుతూ ఆగమ సలహా మండలి నిజాయితీగా, నిబద్ధతతో పని చేయాలని సూచించారు. దేశవ్యాప్తంగా ఆగమ శాస్త్రానికి ఆదరణ

(మిగతా 2లో)



## ఇరవై నిమిషాల్లో భర్తను ఎలా చంపిందో తెలుసా..?



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కథ.. స్క్రీన్ ప్లే.. డైరెక్షన్..! అన్ని ఆమే. పేరు మోసిన సినీ డైరెక్టర్లనే ఆ వివాహిత మించిపోయింది. ఓవైపు ప్రియుడితో సరసాలు కొనసాగిస్తూనే.. మరోవైపు ప్రేమ కురిపించేలా భర్తతో నటించింది. ఆమె విషయం తెలిసినప్పటికీ నాకోసం మారింది లే అనుకున్నా.. ఆమె క్రిమినల్ మైండ్‌సెట్‌ను మాత్రం అర్థం చేసుకోలేక పోయాడు ఆ కానిస్టేబుల్ భర్త.. తాను చనిపోయినా.. తెలివైన భార్య తనకు దొరికినందుకు తన జీవితానికి ఢోకా లేదులే అని భావించాడు. కానీ ఇంతలా చేస్తుందని కలలో కూడా ఊహించలేదు. ప్రియుడు మత్తు టాబ్లెట్లు అందిస్తే.. 20 నిమిషాల్లో ఖేల్ ఖతం చేసేసింది ఆ కిలాడి క్రిమినల్ లేడీ.

విశాఖపట్నంలో సంచలనం సృష్టించిన కానిస్టేబుల్ రమేష్ హత్య కేసులో కీలక విషయాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. పోలీసుల విచారణలో కిల్లర్ భార్య కండింగ్ మెంటాలిటీ బయటపడుతుంది. మద్యంలో మత్తు టాబ్లెట్లు వేసి అనుమానం రాకుండా మటన్ తలకాయ వండిపెట్టింది భార్య. ఆపై అన్యోన్యంగా ఉంటున్నట్టు వీడియోలు చిత్రీకరించింది.

**10 నిమిషాల పాటు కానిస్టేబుల్ పైకెక్కి కూర్చుని..**

కానిస్టేబుల్ రమేష్ మర్డర్ ఎపిసోడ్ అతని ఇంట్లో.. 20 నిమిషాల పాటు నడిచింది. రమేష్ వచ్చి మద్యం సేవిస్తున్న సమయంలో ప్రియుడికి కాల్ చేసింది భార్య శివాని. ఈరోజు స్పాట్ చేసేందుకు రెడీ అయిపోవాలని సూచించింది. ప్రియురాలు శివాని సూచనతో తనకు సన్నిహితుడైన నీలాతో కలిసి శివాని ఇంటి వరకు వచ్చాడు ప్రియుడు. రమేష్ మద్యంతోపాటు టాబ్లెట్ల మత్తు లోకి జారుకున్న తర్వాత. ఆ ఇద్దరినీ రమ్మని పిలిచింది శివాని. దీంతో నీలా ను లోపలికి పంపాడు ప్రియుడు రామారావు. పని ప్రారంభించారు. కానిస్టేబుల్ ఛాతిపై కూర్చొని ముఖంపై తలగడ నొక్కి పెట్టాడు నీలా అనే ప్రియుడి స్నేహితుడు. 10 నిమిషాల పాటు కానిస్టేబుల్ పైనే కూర్చున్నాడు

(మిగతా 2లో)

## అధికార లాంఛనాలతో గద్దర్ అంత్యక్రియలు



ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో ప్రజాగాయకుడు,రచయిత గద్దర్ అంత్య క్రియలు కుటుంబ సభ్యులు, వేలాది ప్రజల మధ్య సోమవారం అధికారులు ఏర్పాట్లు చేయగా నిర్వహించారు మధ్యాహ్నం 12 గంటలకు గద్దర్ అంతిమయాత్ర ఎల్బీ స్టేడియం నుంచి అశేష జనవాహిని మధ్య మైదానం వెనకాల సాగింది. స్టేడియం నుంచి గద్దర్ సమాధి పార్థివదేహాన్ని తీసుకెళ్లారు. ట్యాంక్ బండ్ మీదుగా ఆయన ఇంటి వరకు యాత్ర కొనసాగింది.. గద్దర్ నివాసంలో ఆయన భౌతికకాయాన్ని కాసేపు ఉంచారు.

**31 ఆసుపత్రి మంచి రాసిన లేఖ,**

అంతిమ యాత్ర సందర్భంగా పోలీసులు అల్వాల్ భూదేవినగర్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లించారు. అంతిమ యాత్ర వాహనానికి జై భీం జెండాలతోపాటు పర్యవేక్షించారు. ఏర్పాట్లను డీసీపీ సుధీరావు పరిశీలించారు. బుద్ధుడి పంచశీల జెండాలను జీహెచ్ఎంసీ అధికారులు ఈ యాత్రలో కళాకారులు, అభిమానులు భారీగా పాల్గొన్నారు. ఏర్పాటు చేశారు.

పాటలతో ప్రజల్లో చైతన్య స్ఫూర్తిని రగిలించిన ప్రజా గాయకుడు గద్దర్.. గత నెల 20న గుండెపోటుతో హాస్పిటల్‌లో చేరారు. గుండె రక్తనాళాలు మూసుకుపోయినట్టు నిర్ధారించిన డాక్టర్లు.. ఈనెల 3న సర్జరీ చేశారు. అంతకుముందు నుంచే మూత్రపిండాలు,

(మిగతా 2లో)

## నగరంలో ఘనంగా చేనేత దినోత్సవం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జాతీయ చేనేత దినోత్సవ స్ఫూర్తితో నేతన్నలకు మరింత ప్రోత్సాహం ఇద్దామని జాయింట్ కలెక్టర్ కె యస్ విశ్వనాథన్ పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శన స్టాల్ ను జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. వస్త్ర ప్రదర్శన లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల డిజైను లని ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి అస్తిత్వానికి అసలైన గుర్తింపునిచ్చే చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ ఆదరించాలన్నారు. గత సంవత్సరం చేనేత ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఇకపై ప్రతి వారం వస్త్ర ప్రదర్శన స్టాల్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో వెంకటగిరి, ధర్మవరం, ఉప్పాడ వంటి ప్రసిద్ధి చెందిన చేనేత వస్త్రాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని అన్నారు. చేనేత వృత్తిని ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తోందన్నారు. చేనేత ఉత్పత్తులకు ఆప్కో ద్వారా మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తోందన్నారు. వైఎస్సార్ నేతన్న నేస్తం కింద మగ్గాల ఆధునికీకరణకు ప్రతి చేనేత కార్మికుడికి రూ.24 వేలు ఇస్తోందన్నారు. చేనేత వస్త్రధారణ ఆరోగ్యదాయకమని, ప్రతి ఒక్కరూ చేనేత కార్మికులను ప్రోత్సహించాలన్నారు.

కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ డెవలప్మెంట్ ఆఫీసర్ రమణమ్మ, డి ఎల్ డి ఓ పూర్ణిమా దేవి, డి ఈ ఓ చంద్రకళ, ఏ డి విభిన్న ప్రతిభా వంతుల శాఖ మాధవి, తదితర జిల్లా మహిళా అధికారిణి లు , సిబ్బంది, వివిధ చేనేత సొసైటీలు, నేత కార్మికులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీల సత్వర పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం దరఖాస్తుల పరిష్కారం పై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన పలువురు అర్జీదారుల నుండి సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకొని వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్నకు చెబుదాంకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. జగనన్నకు చెబుదాం వినతులు పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సమస్యలకు పరిష్కారం చూపించే భాధ్యత అధికారులపై ఉందనే విషయాన్ని గుర్తించాలన్నారు. స్పందనలో వచ్చిన వినతుల పరిష్కారంలో అలక్ష్యం వహించకుండా నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని స్పష్టం

(మిగతా 2లో)

## నా స్క్రిప్టు నేనే రాసుకుంటా : బీజేపీ చీఫ్

ఏపీ చేసిన అప్పులు పదిలక్షల కోట్లు పై చిలుకే.. ఏపీ అప్పులపై ఆరోపణలకు కట్టుబడి ఉన్నా.. టీడీపీ రాసిన స్క్రిప్టుని చదవడం అనేది ఆరోపణలే.. గతంలో టీడీపీ విధానాలను తప్పుబట్టాను.. వైసీపీ విమర్శ లను పట్టించుకోనవసరం లేదు.. ఎన్నికల్లో పొత్తులు 2,3 నెలల ముందు నిర్ణయిస్తాం.. టీడీపీతో పొత్తుని అధినాయకత్వం చూసు కుంటుంది. టీడీపీలో ఏనాడూ సభ్యురాలిగా లేను.. రాష్ట్ర విభజన కారణంగానే కాంగ్రెస్ వీడాను.. జాతీయ పార్టీలో ఉండాలనుకునే బీజేపీలో చేరాను. అంటూ ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు పురంధేశ్వరి వ్యాఖ్యానించారు. ఇలా ఎన్నో ప్రశ్నలు.. మరెన్నో జవాబులు.. రాజకీయంగా ఏం జరగనుంది..

(మిగతా 2లో)

### గురివింద సామ్యం

ఫిరాయింపుదారులను పురంధేశ్వరి పట్టించుకోవడం లేదని, వారిని ఫిరాయింపుదారులుగా విమర్శిస్తున్నారని కొందరు పార్టీ సీనియర్ నేతలు బాధపడుతున్నారు. వాస్తవానికి పురంధేశ్వరి కూడా కాంగ్రెస్ పార్టీలో మంత్రిపదవులు నిర్వహించి ఇప్పుడు బీజేపీలో చేరి రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమించబడ్డారు. పార్టీ అధిష్టానం ఫిరాయింపుదారులను ప్రోత్సహించకపోతే ఆమెకు ఈ పదవి లభించేదికాదు. అయితే పార్టీని బలోపేతం చేయాలంటే వలసలను ప్రోత్సహించడం తప్పనిసరి అని ఆమెకు అర్థమయ్యేలోగా విలువైన మరియు ప్రభావశీలురైన నాయకులు బీజేపీ నుండి తప్పుకుంటే ఆ పార్టీ మరింతగా దెబ్బతింటుందనే ఆలోచన ఆమెకు రావడం లేదు. కొందరు తాబేదార్లను చేర్చుకొని వారిమాటలకు ప్రాధ్యాత ఇచ్చి అనలైన కార్యకర్తలను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శ ఆమెపై ఉంది.



# రాజ్యాంగానికి లోబడే ఢిల్లీ బిల్లు



న్యూఢిల్లీ: ఢిల్లీ సర్వీసుల బిల్లు రాజ్యాంగనిబంధనలు, సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు లోబడే ఉందని వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ వి.విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీ సర్వీసుల బిల్లుపై సోమవారం రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిబంధనలు, సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు లోబడి ఉన్నందునే ఈ బిల్లుకు తాము మద్దతు పలుకుతున్నట్లు తెలిపారు. రాజ్యాంగంలోని 239ఏఏ అధికరణం కింద పేర్కొన్న మూడు సబ్ క్లాజ్లు కేంద్రపాలిత ప్రాంతమైన ఢిల్లీకి సంబంధించి ఎలాంటి చట్టాన్నైనా రూపొందించే అధికారం పార్లమెంట్‌కు కట్టబెట్టిందని అన్నారు. అలాగే ఢిల్లీ సర్వీసులకు సంబంధించి పార్లమెంట్ చట్టాలు చేయవచ్చున్నా అన్న అంశంపై సుప్రీం కోర్టు జారీ చేసిన విస్పష్టమైన ఆదేశాలను ఆయన ఉదహరిస్తూ సర్వీసులపై సర్వాధికారాలు కేంద్ర ప్రభుత్వానికి ఉండేలా చట్టం చేసే అధికారం పార్లమెంట్‌కు ఉంది. ఇది నిర్వివాదమైన అంశం. న్యాయపరంగా కూడా ఇందులో ఎలాంటి వివాదానికి తావు లేదని అత్యున్నత న్యాయస్థానం పేర్కొందని ఆయన అన్నారు.

సర్వీసులపై ఢిల్లీ ప్రభుత్వ అధికారాలకు పార్లమెంట్ పరిమితులు విధించ వచ్చునా అన్న అంశంపై కూడా సుప్రీం కోర్టు వివరణ స్తూ రాజ్యాంగం లేదా పార్లమెంట్‌లో చేసిన చట్టం కింద కేంద్ర ప్రభుత్వానికి దఖలుపడిన అధికారం ప్రకారం ఢిల్లీ ప్రభుత్వ ఎగ్జిక్యూటివ్ అధికారాలకు పరిమితులను విధించవచ్చని స్పష్టం చేసినట్లు శ్రీ విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 239ఏఏ అధికరణ కింద్ర పేర్కొన్న క్లాజ్‌లను, సుప్రీం కోర్టు ఆదేశాలను కలిపి పరిశీలిస్తే ఢిల్లీ బిల్లుకు పూర్తి చట్టబద్ధత ఉన్నట్లేనని అన్నారు. ఢిల్లీ దేశ రాజధాని అయినందున ఇది దేశంలోని ప్రతి ఒక్కరికి చెందుతుంది. అందువలన దీనిపై తీసుకునే ఏ నిర్ణయం అయినా కేవలం ఢిల్లీ వాసులపైనే కాకుండా యావత్తు దేశ ప్రజానీకంపై ప్రభావం చూపుతుందని అన్నారు.

ఈ బిల్లుపై అనవసరమైన వివాదం ముసురుకుంది. కొన్ని విపక్షాలు తమ రాజకీయ స్వప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ఈ బిల్లును వివాదాస్పదం చేశాయని శ్రీ విజయసాయి రెడ్డి అన్నారు. ఈ బిల్లుకు మద్దతు తెలుపుతున్నందుకు ఆప్ సభ్యుడు శ్రీ రాఘవ్ చద్దా తమతోపాటు ఎన్డీయేతర పక్షాలను వేలెత్తి చూపడం పట్ల ఆయన తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. 'ఇంటికి నిప్పు అంటుకుంటే తగలబడ పోయేది నా ఒక్కడి ఇల్లే కాదు.

పొరుగున ఉండే చాలా ఇళ్ళకు ఆ నిప్పు అంటుకుంది' అంటూ తమను ఉద్దేశించి ఆప్ సభ్యుడు చేసిన వ్యాఖ్యకు శ్రీ విజయసాయి రెడ్డి కౌంటర్ వేస్తూ ఇంధనం లేకుండా మంట రాజుకోదు. ఢిల్లీలో మంటలు రాజేస్తున్న డర్టీ పాలిటిక్స్ చేసున్నదెవరో మా అందరికీ బాగా తెలుసు. ఆప్ సభ్యుడికి నేనిచ్చే సలహా ఒక్కటే నిప్పుతో చెలగాటం అడితే అది నిన్ను దహిస్తుంది అని చురకలు అంటించారు. ఈ బిల్లు పాసైతే ఆమ్ ఆద్మీ పార్టీ కాస్త అబ్సల్యూట్ అనార్కీ పార్టీ (ఆప్) అవుతుంది. తానాషాహీ పార్టీ తమ స్వార్థ ప్రయోజనాలకు ఢిల్లీని వాడుకోజాలదని అన్నారు. ఎవరో ఒత్తిడి చేయడం వలనో నిర్బంధంగానో మేము ఈ బిల్లుకు మద్దతు తెలపడం లేదు. నీతిలేని పాలన నుంచి ఢిల్లీని రక్షించడానికే మేం ఈ బిల్లుకు మద్దతు తెలుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ ఎన్నికల ఖర్చులు కోసం వేర్పాటువాదులను సమర్ధించి వారి నుంచి విరాళాలు వసూలు చేశారని ఆ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు, ప్రముఖ కవి కుమార్ విశ్వాస్ గతంలో చేసిన ఆరోపణలను శ్రీ విజయసాయి రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అధికారం కావాలని ఎందుకు కోరుకుంటున్నారు...వేర్పాటువాద ఉద్యమాన్ని బలపరచడానికా, దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటానికా తెలుసుకోవాలని ఉందని ఆయన అన్నారు. ఆమ్ ఆద్మీ వ్యవస్థాపక సభ్యులైన శాంతి భూషణ్, ప్రశాంత్ భూషణ్, యోగేంద్ర యాదవ్, కుమార్ విశ్వాస్, అశుతోష్ వంటి వారు ఆ పార్టీని ఎందుకు వీడారో కూడా నాలాగే చాలా మంది సభ్యులు తెలుసుకోవాలనుకుంటున్నారని అన్నారు. ఈ బిల్లు రాజకీయంగా సరైనదా కాదా అన్నది చర్చించడానికి ఇక్కడ లేము. రాజ్యాంగపరంగా, సుప్రీం కోర్టు తీర్పుకు లోబడి ఉందా లేదా అన్నదే ప్రధానం. ఈ రెండు అంశాల్లోను బిల్లు చట్టబద్ధంగానే ఉందని, అందుకే ఈ బిల్లుకు తమ పార్టీ సంపూర్ణ మద్దతును ప్రకటించిందని శ్రీ విజయసాయి రెడ్డి మరోమారు స్పష్టం చేశారు.

# ఏపీలో 2 లక్షల 62 వేల మంది వీధి వర్తకులకు రుణాలు

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానమంత్రి స్వానిధి పథకం కింద ఇప్పటి వరకు 2,62,811 మంది వీధి వర్తకులకు రుణాలు మంజూరు చేసినట్లు కేంద్ర హౌసింగ్, పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ కౌశల్ కిషోర్ వెల్లడించారు.రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ 2022-23లో 49,534 మందికి, 2023-24లో ఆగస్టు 2 నాటికి 12,097 మంది వీధి వర్తకులకు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు.

కోవిడ్ మహమ్మారి ప్రభావంతో దెబ్బతిన్న వ్యాపారాలను పునఃప్రారంభించుకునేందుకు వీలుగా వీధి వర్తకులకు కొలేటరల్ ఫ్రీవర్కింగ్ కేపిటల్ రుణాలను అందించే లక్ష్యంతో కేంద్రం 2020 జూన్ 1న ప్రధానమంత్రి వీధి వర్తకుల ఆత్మనిర్భర్ నిధి (పీఎం స్వానిధి) పథకం ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. ఈ పథకం కింద ఒక్కో వర్తకుడికి మొదటి ఏడాది రూ.10,000 రుణం అందించి, అది సకాలంలో తిరిగి చెల్లించిన పిదప రెండవ విడతలో రూ.20,000, మూడవ విడతలో 50,000 రుణం రూపంలో ఆర్థక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే రుణ బకాయిలను సకాలంలో తిరిగి చెల్లించిన వారికి వడ్డీలో సంవత్సరానికి 7 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ లావాదేవీలు జరిపిన వారికి సంవత్సరానికి రూ.1200 క్యాష్ బ్యాక్ ప్రోత్సాహం కల్పిస్తున్నట్లు తెలిపారు.

పీఎం స్వానిధి కింద వీధి వర్తకులకు మొదట్లో వర్కింగ్ క్యాపిటల్ రుణం కింద రూ.10,000 అందించినట్లు మంత్రి తెలిపారు. వ్యాపార అవసరాల పరిగణలోకి తీసుకొని 2021 ఏప్రిల్ 9 నుండి రెండవ విడత లోన్ కింద రూ.20,000 అలాగే 2022 జూన్ 1 నుంచి మూడవ విడత కింద రూ.50,000 లోన్ అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు.డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించేందుకు క్యాష్ బ్యాక్ స్కీంను 2023 ఫిబ్రవరి 1 నుంచి సవరించినట్లు మంత్రి తెలిపారు. వీధి వర్తకులు జరిపిన ప్రతి డిజిటల్ లావాదేవీకి రూ.1 చొప్పున నెలకు అత్యధికంగా రూ.100, సంవత్సరానికి రూ.1200 క్యాష్ బ్యాక్ రూపంలో అందిస్తున్నట్ల తెలిపారు. డిజిటల్ లావాదేవీలు కింద అందిస్తున్న క్యాష్ బ్యాక్ ప్రోత్సాహాన్ని పెంచాలన్న ప్రతిపాదనేదీ తమకు అందలేదని అన్నారు.

పంచాంగం

మంగళవారం 08-08-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
అధిక శ్రావణ మాసం

**తిథి : బ. సప్తమి ఉ. 09.28**

**నక్షత్రం : అశ్వని ఉ. 07.21**

**వర్జ్యం : సా. 04.47 ల 06.21**

# విజయనగరంలో 46 కోట్లతో అమృత్ ప్రాజెక్టులు

న్యూఢిల్లీ: విజయనగరం పట్టణంలో 46.96 కోట్ల రూపాయల వ్యంతో అమృత్ పథకం కింద రెండు నీటి సరఫరా ప్రాజెక్టులు, ఒక సెవేజ్, సెప్టేజ్ మేనేజ్మెంట్ ప్రాజెక్టుతో పాటు మూడు పార్కుల అభివృద్ధి చేపట్టగా అవి వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని కేంద్ర హౌసింగ్ అర్బన్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ కౌశల్ కిషోర్ పేర్కొన్నారు. రాజ్యసభలో సోమవారం శ్రీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ 5.6 కోట్లతో చేపట్టిన ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు అమర్చడం అలాగే 23.81 కోట్ల వ్యయంతో చంపావతి నది నుంచి విజయనగరం పట్టణానికి త్రాగునీటి సరఫరా కోసం చేపట్టిన ప్రాజెక్టుపూర్తయినట్లు మంత్రి తెలిపారు. పార్కుల అభివృద్ధి కింద 37 లక్షల రూపాయలతో చేపట్టిన గాంధీ పార్కు, అమృత్ పథకం 2016-17 తొలిదశ కింద 1.02 కోట్లతో చేపట్టిన ప్రకాశం పార్కు అభివృద్ధి పనులు, రెండో దశ కింద 1.07 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తయినట్లు మంత్రి తెలిపారు.

పట్టణంలో 14.91 కోట్లతో చేపట్టిన ఇంటర్ సెప్టింగ్ డ్రెయిన్స్‌తో 5 ఎంఎల్డీ సామర్థ్యం గల సెవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, పట్టణ వ్యాప్తంగా సెప్టేజ్ మేనేజ్మెంట్ ప్రాజెక్టు పనుల్లో కోవిడ్ ప్రభావం, ఇతర కారణాలరీత్యా కాలయాపన జరిగినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన సమాచారం మేరకు ఈ ప్రాజెక్టు 2024 మార్చి నాటికి పూర్తి కావాల్సి ఉందని మంత్రి తెలిపారు.

అమృత్ పథకం 2015-16 ఆర్థిక సంవత్సరం నుండి 2019-20 వరకు ఐదు సంవత్సరాల కాలానికి ప్రవేశపెట్టినట్లు మంత్రి తెలిపారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

## చైర్మన్ పదవి సంతృప్తినిచ్చింది : వైవి

నిర్ణయాలకు సంబంధించిన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం శ్రీ వైవి.సుబ్బారెడ్డి మీడియాకు బోర్డు నిర్ణయాలను వెల్లడించారు.

4 కోట్లతో అలిపిరి కాలిబాట మార్గంలోని మొదటి ఘాట్ రోడ్డులో మోకాలిమెట్టు నుండి లక్ష్మీ నరసింహస్వామివారి ఆలయం వరకు మిగిలి ఉన్న ప్రదేశంలో ఫుట్‌పాత్ షెల్టర్ల నిర్మాణం.

2.20 కోట్లతో తిరుమలలోని ఔటర్ రింగ్ రోడ్డులో విద్యుత్ బస్సుల కోసం ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు.

2.50 కోట్లతో తిరుమలలోని పిఏసి-1లో అభివృద్ధి పనులు.

24 కోట్లతో రెండు ఘాట్ రోడ్లలో రక్షణ గోడల నిర్మాణం.

4.50 కోట్లతో శ్రీవారి ప్రసాదాలు, అన్నప్రసాదం తయారీకి వినియోగించే వంట సరుకులను మరింత నాణ్యంగా పరిశోధించేందుకు వీలుగా అత్యాధునిక యంత్ర పరికరాలు కొనుగోలు.

తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం చెంత భక్తులు వేచి ఉండేందుకు తిరుమల వైకుంఠం క్యూ కాంప్లెక్స్ తరహాలో 23.50 కోట్లతో యాత్రికుల వసతి భవనం నిర్మాణం.

త్వరలో అందుబాటులోకి రానున్న శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రికి అవసరమైన స్పెషలిస్టు డాక్టర్లు, డ్యూటీ డాక్టర్లు, స్టాఫ్‌నర్సులు, ఇతర పారామెడికల్ సిబ్బంది నియామకానికి అనుమతి. అదేవిధంగా 75.86 కోట్లతో అత్యాధునిక వైద్యపరికరాల కొనుగోలు.

తిరుపతిలోని శ్రీనివాసం కాంప్లెక్స్‌లో భక్తుల సదుపాయం కోసం 3 కోట్లతో సబ్‌వే నిర్మాణం.

3.10 కోట్లతో శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో పార్కింగ్ వసతి, మినీ కల్యాణకట్ట, ఫెసిలిటీ సెంటర్ తదితర అభివృద్ధి పనులు.

9.85 కోట్ల శ్రీవాణి ట్రస్టు నిధులతో వకుళ మాత ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి కార్యక్రమాలు, భక్తులకు సౌకర్యాల ఏర్పాటు.

తిరుపతిలోని శ్రీనివాస సేతుకు గాను చివరి విడతగా 118.83 కోట్లను పనులు పూర్తికాగానే చెల్లించడానికి ఆమోదం.

తిరుపతిలోని ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో అభివృద్ధి పనులకు 5 కోట్లు మంజూరు.

తిరుమల శ్రీవారి ఆలయంలో కైంకర్యాలకు వినియోగించేందుకు ఎస్వీ గోసంరక్షణశాలలో 4.25 కోట్లతో సంప్రదాయపద్ధతిలో నెయ్యి తయారీ ప్లాంటు ఏర్పాటు.

ఎస్వీ ఆయుర్వేద ఆసుపత్రిలో 11.50 కోట్లతో అదనపు అంతస్తు నిర్మాణం, 2.60 కోట్లతో గ్రౌండ్ ఫ్లోర్ అభివృద్ధి పనులు, 3 కోట్లతో ఆయుర్వేద కళాశాల విద్యార్థినుల హాస్టల్ భవనంలో అదనంగా మరో రెండు అంతస్తుల నిర్మాణం.

2.20 కోట్లతో తిరుపతిలోని రుయా ఆసుపత్రిలో నూతన టిబిసిడి వార్డు నిర్మాణం.

11 కోట్లతో ఎస్వీ సంగీత కళాశాల, మరియు ఎస్వీ నాదస్వర పాఠశాలలో చదువుతున్న బాలురకు హాస్టల్ భవనం నిర్మాణం.

1.65 కోట్ల శ్రీవాణి నిధులతో తిరుపతిలోని పల్లెవీధిలో వెలసి ఉన్న వేశాలమ్మ ఆలయ అభివృద్ధి మరియు తాళ్ళపాక పెద్ద గంగమ్మ ఆలయ పునర్నిర్మాణం.

1.25 కోట్లతో దేశవ్యాప్తంగా ఉన్న రక్షణ లేని 69 టీటీడీ భూములకు కంచె నిర్మాణం.

టీటీడీ ఆస్థాన విద్వాంసులుగా గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్‌ను మరో మూడేళ్ల పాటు నియామకం.

తెలుగు రాష్ట్రాల్లో శ్రీవాణి నిధులతో 26 ఆలయాల అభివృద్ధి.

మీడియా సమావేశంలో తిరుపతి శాసనసభ్యులు, టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు భూమన కరుణాకర్‌రెడ్డి, పోకల అశోక్‌కుమార్, బుర్రా మధుసూదన్ యాదవ్, మూరంశెట్టి రాములు, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, జెఈవో వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఎయిమ్స్‌లో అగ్నిప్రమాదం

జరగలేదని ఎయిమ్స్ అధికారులు తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు వచ్చాయని ప్రాథమికంగా అంచనా వేశారు.

## రాజాం వీధులలో అర్ధరాత్రి క్షుద్రపూజలు

పట్టణవాసులు పెద్ద ఎత్తున ఆలయాలకు వెళ్లి పూజలు ప్రత్యేక జరుపుతున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి స్థానికులను ఆరా తీశారు. అందుబాటులో ఉన్న సిసి పుటేజ్ పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. అయితే క్షుద్రపూజలు బూటకమని ఎవరూ వాటిని నమ్మవద్దని అంటున్నారు.

## స్వామీజీని దర్శించుకున్న ఆగమ సలహా మండలి

కరువవుతోందని అన్నారు. దేవాదాయ శాఖకు అనుబంధంగా నడుస్తున్న ఆగమ పాఠశాలల్లో విద్యా విధానాన్ని సమీక్షించాలని తెలిపారు. ఆగమ పండితులంతా ఆలయాల్లో జరుగుతున్న అర్చనా విధులు శాస్త్రబద్ధంగా అమలయ్యేలా చూడాలని అన్నారు. దేవునికి నైవేద్యం ప్రమాణపూర్వకంగా ఉండేలా ఆలయాలకు సూచనలివ్వాలని పేర్కొన్నారు. వార్షిక ఉత్సవాల సమయంలో శాస్త్రబద్ధంగా చేపట్టాల్సిన నియమాలను ఖచ్చితంగా పాటించేలా అధికారులకు తగిన సలహాలివ్వాలని తెలిపారు. ఆలయాల్లో క్రమం తప్పకుండా కుంభాభిషేకాలు చేపట్టాలని, వాటిని జీర్ణోద్ధరణకు ముందుగా చేయాలా లేక తర్వాత చేయాలా అనేది కూడా ఆగమ సలహా మండలి నిర్ణయించాలని అన్నారు. ప్రముఖ క్షేత్రాల్లో దక్షిణాయనంలో కుంభాభిషేకాలు చేపట్టడం రాష్ట్రానికి శ్రేయస్కరం కాదని ఈ సందర్భంగా ఆగమ సలహా మండలి సభ్యులు పీఠాధిపతులకు తెలిపారు. సలహా మండలి సభ్యులు మామిళ్ళపల్లి మృత్యుంజయ ప్రసాద్, ఖండవల్లి సూర్యనారాయణాచార్యులు, వారణాసి నాగభూషణం, కైతేపల్లి బాలసుబ్రహ్మణ్యం తదితరులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వామివార్లతో భేటీ అయిన వారిలో ఉన్నారు.

## ఇరవై నిమిషాల్లో భర్తను ఎలా చంపిందో తెలుసా..?

నిందితుడు నీలా. అదే సమయంలో.. కనీసం కనికరం లేకుండా కదలకుండా కాళ్లు పట్టుకుంది భార్య శివాని. పాపం అప్పటికే వాళ్ల చేతుల్లోకి వెళ్లిపోయిన ఆ రమేష్.. తనకు తాను రక్షించుకునే నిస్సహాయ స్థితిలోకి వెళ్లిపోయాడు. శివాని నీలా లోపల రమేష్ ను హత్య చేస్తుంటే.. ప్రియుడు రామారావు ఇంటి బయట ఉండిపోయాడు. కాపలా కాస్తున్నాడు.

**ఆ టాబ్లెట్లు.. అలా..**

భర్తను చంపేందుకు మత్తు టాబ్లెట్లు తీసుకురావాలని ప్రియురాలు శివాని ఆర్డర్ చేయడంతో.. ప్రియుడు రామారావు కూడా ప్రత్యేకంగా స్కెచ్ వేశాడు. తన స్నేహితుడు తల్లి ట్రీట్మెంట్ కోసం మత్తు టాబ్లెట్లు వినియోగించేది. స్నేహితుడు ఎక్కడో దూరంగా ఉండడంతో.. ఆ ప్రెస్క్రిప్షన్ను రామారావుకు పంపి మందులను అందించాల్సిందిగా కోరేవాడు. దీంతో తరచూ ఆ మత్తు టాబ్లెట్లను రామారావు కొనుగోలు చేసి స్నేహితుడు తల్లికి అందించేవాడు. అయితే.. ప్రియురాలి భర్తను హత్య చేసేందుకు వినియోగించే టాబ్లెట్ల కోసం రామారావుకు పని ఈజీ అయింది. అదే ప్రెస్క్రిప్షన్ తో మత్తు టాబ్లెట్లను కొన్ని తీసుకువచ్చి ప్రియురాలు శివాని చేతిలో పెట్టేసాడు. ఇక.. అప్పటికే నటనలో ఆరితేరిపోయిన శివాని.. భర్తకు కనీసమైన అనుమానం రాకుండా మధ్యలో ఆ టాబ్లెట్లను కలిపేసింది.

**లక్ష రూపాయల ఆఫర్.. కానీ..!**

కానిస్టేబుల్ ను హత్య చేసేందుకు నీలాకు లక్ష రూపాయలు ఆఫర్ చేశాడు శివాని ప్రియుడు రామారావు. అప్పటికే అతని మోజులో బంగారం తాకట్టు పెట్టి లక్షన్నర ప్రియుడికి అందించింది శివాని. అప్పటికే నీలాకు డబ్బులు అవసరం ఇవ్వడంతో హత్య చేసేందుకు రెడీ అయిపోయాడు. కానీ ఆ లక్ష రూపాయలలో చేతికి ముట్టలేదు.

**చాలా రోజుల నుంచే ప్లాన్..**

భార్య శివాని నటన గుర్తించలేక.. మై వైఫ్.. మై లైఫ్ అంటూ మద్యం సేవించాడు కానిస్టేబుల్. ఇదే అదనుగా చేసుకుని అన్యోన్యంగా ఉంటూ వీడియోలు తీసింది భార్య శివాని. ఉదయం లేచి డ్రామా మొదలుపెట్టి అనుమానం రాకుండా కుటుంబ సభ్యులకు వీడియోలు కూడా షేర్ చేసింది. భర్త అయిన కానిస్టేబుల్ రమేష్ ను ఎప్పటినుంచో చంపాలనుకుంది భార్య శివాని. అదను కోసం వేచి చూసింది. మందు కోసం మటన్ వండి పెట్టమని కానిస్టేబుల్ చెబితే.. ప్రియుడికి కాల్ చేసి మర్డర్ స్కెచ్ వేసింది. ప్రియుడు ఇచ్చిన మత్తు టాబ్లెట్లను కానిస్టేబుల్ కు తెలియకుండా మద్యంలో కలిపింది శివాని. ఊపిరి పోయిన తర్వాత.. తెల్లవారి నుంచి డ్రామా మొదలుపెట్టింది. అంతకుముందు అన్యోన్యంగా వీడియోలు తీయడంతో అనుమానం వచ్చి ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీసులకు ఈ కంత్రి వైఫ్ క్రిమినల్ మెంటాలిటీ వెలుగులోకి వచ్చింది. కానిస్టేబుల్ కు వచ్చే బెనిఫిట్స్ కొట్టేసి ప్రియుడితో సెటిల్ అయిపోవాలని శివాని ప్లాన్ చేసుకున్నట్టు పోలీసుల విచారణలో తేలింది. తాకట్టు పెట్టిన బంగారం కోసం, ప్రియుడి వ్యవహారం తెలిసి కానిస్టేబుల్ భార్యను ప్రశ్నించేవాడు కానిస్టేబుల్ రమేష్. ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని శివాని ప్లాన్ చేసి ప్రియుడికి చెప్పి కానిస్టేబుల్ హత్య చేశారు.

**హత్య చేశాక ఆ కాల్..**

నీలాతో కలిసి భర్త రమేష్ ను హత్య చేసిన భార్య శివాని.. ఆ వెంటనే ఊపిరి పోయిందని నిర్ధారించుకుంది. హమ్మయ్య అనుకొని.. ఇక తన డ్రామాకు అవసరమైన పనులను చెక్కబెట్టుకుంది. భర్త ప్రాణం తీసిన తర్వాత.. ఓ వాట్సప్ కాల్ కూడా ప్రియుడికి చేసినట్టు పోలీసుల ప్రాథమిక విచారణలో గుర్తించామని అంటున్నారు ద్వారకా ఏసిపి మూర్తి. ఇది కానిస్టేబుల్ భార్య క్రిమినల్ మెంటాలిటీపై పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చిన మరికొన్ని కఠోర వాస్తవాలు. ప్రియుడు మోజులో పడి భర్తను మట్టు పెట్టేందుకు శివాని వ్యవహరించిన తీరు.. ఘటన గురించి తెలుసుకున్న వారందరినీ కలచివేస్తుంది.

## అధికార లాంఛనాలతో గద్దర్ అంత్యక్రియలు

ఊపిరితిత్తుల సమస్యల కారణంగా గద్దర్ ఆరోగ్య పరిస్థితి క్షీణించి ఆదివారం రోజున తుదిశ్వాస విడిచారు. అయితే జూలై 31న హాస్పిటల్ నుంచి మీడియాకు స్వయంగా లేఖ రాశారాయన. సాంస్కృతిక ఉద్యమం తిరిగి ప్రారంభించి, ప్రజల రుణం తీర్చుకుంటానని మాట ఇచ్చారు. కానీ అంతలోనే తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయారు. హార్ట్ సర్జరీ తర్వాత పూర్తిగా కోలుకుని సాంస్కృతిక ఉద్యమం ప్రారంభించి.. ప్రజల రుణం తీర్చుకుంటానని భావించారు. కానీ ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడిచారు.

నక్సలైట్లు చీకట్లో మగ్గుతున్న సమాజానికి టార్చిలైట్లు అంటూ జనంలోకి పాట రూపంలో దూసుకెళ్లారు. వెదురు పూల తోటలో పూసిన విప్లవ పాటకు వైతాళికుడుగా మారారు. ఏకే -47 తూటాల కంటే గద్దర్ పాటలే పవర్‌ఫుల్ అని పోలీస్ బాసులే ఆనాడు స్వయంగా చెప్పారు. ఏకే -47 కంటే డేంజర్ ఈ గద్దర్ అంటూ అప్పట్లో ఆయన కోసం తెలంగాణను జల్లెడ పట్టేవాళ్లు పోలీసులు. ఈ గాలిలో నేలలో ఉద్యమంలో జనం ఊపిరిలో ఉనికిలో పాటై వెలిగారు గద్దర్. ఎరుపెక్కిన కళ్లతో రేపటి సూర్యోదయాన్ని కలగన్నారు. గద్దర్ పాట అంటేనే ఒక ఉప్పెన.. మొదట్లో బుర్రకథలతో ప్రజల్లో చైతన్యాన్ని కలిగించినా, నక్సలైట్ల ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచినా, ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఊపు తెచ్చినా.. ఆయన గొంతు సైరన్ మోగించేది. శ్రీకాకుళం సీతంపేట నుండి మొదలైన తిరుగుబాటు పాట, జగిత్యాల జైత్రయాత్ర, కల్లోల కరీంనగర్ వరకు సాగింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి గద్దర్ పాటలు ప్రాణం పోశాయి.

## జగనన్నకు చెబుదాం ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత

చేశారు. శాఖల వారీగా వినతులు పరిష్కారం పై సమీక్షించిన కలెక్టర్ నిర్దేశిత సమయం అనంతరం దరఖాస్తులు రీ ఓపెన్ అవుతున్నాయని అలా జరగకుండా సత్వరం పరిష్కరించి నాణ్యతతో కూడిన పరిష్కారం చూపించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

**పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ దూరవిద్యా విధానం ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానం :**

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న దూరవిద్యా విధానం లో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ కోర్సులకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున తెలిపారు. చదువుకు దూరమైన వారికి, బడి మధ్యలో మానేసిన వారికి, 10వ తరగతి చదవగల సామర్థ్యం కలిగి ఆగష్టు 31,2023 నాటికి 14 సంవత్సరాల వయసు నిండిన వారందరూ 10వ తరగతిలో చేరుటకు అర్హులు అని స్పష్టం చేశారు. ఏ పి ఓపెన్ స్కూల్ ద్వారా SSCలో ఉత్తీర్ణులైన వారితో పాటు నియత పాఠశాలల్లో SSC పూర్తి చేసి వివిధ కారణాల వలన ఇంటర్మీడియట్ చదవలేక పోయిన వారికి మరియు ఇంటర్ ఫెయిల్ అయి చదువు మానేసిన వారికి సార్వత్రిక విద్యావిధానంలో ఇంటర్మీడియట్ కోర్సును ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తల చేత నమోదు చేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం 2023-24 విద్యా సంవత్సరమునకు సంబంధించి గోడ పత్రికను జిల్లా అధికారుల సమక్షంలో ఆవిష్కారించారు.

సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 218 విజ్ఞప్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాధన్ , డిఆర్వో శ్రీనివాసమూర్తి, ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నా స్క్రిప్టు నేనే రాసుకుంటా : బీజేపీ చీఫ్

క్రాస్‌ఫైర్ విత్ రజినీకాంత్ కార్యక్రమంలో ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి అనేక అంశాలపై స్పందించారు. వైసీపీతో ఏపీలో కలహం.. ఢిల్లీలో మైత్రిలా ఉన్న బంధంపైనా కామెంట్ చేశారు. ఏపీ చేసిన అప్పులు పదిలక్షల కోట్ల పైచిలుకే అన్నారు రాష్ట్ర బీజేపీ చీఫ్ పురంధేశ్వరి. టీవీ9 క్రాస్‌ఫైర్‌లో ఆమె మరోసారి అప్పులపై మాట్లాడారు. తాను ప్రభుత్వంపై చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానన్నారు. టీడీపీ రాసిన స్క్రిప్టే చదువుతున్నారు అన్న విమర్శలకు కౌంటర్ ఇచ్చారు ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి. టీడీపీపై చేసిన విమర్శలను వైసీపీ విస్మరిస్తోందని.. తాను రెండు పార్టీల తప్పుడు విధానాలను తప్పుబట్టినట్లు చెప్పారు.పొత్తులపై కూడా క్లారిటీ ఇచ్చారు ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి. టీవీ9 క్రాస్‌ఫైర్‌లో ఆమె మరోసారి పొత్తులపై మాట్లాడారు. జనసేనతో పొత్తు ఉందని.. టీడీపీతో పొత్తులపై అధినాయకత్వమే చూసుకుంటుందన్నారు. అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అంటూ ఆమె.. ఫైనల్‌గా చెప్పారు.

అమరావతినే రాజధానిగా బీజేపీ ఆమోదిస్తుందన్నారు పురంధేశ్వరి. ఇదే విషయాన్ని పలుమార్లు చెప్పామన్నారు. టీవీ9 క్రాస్‌ఫైర్‌లో మాట్లాడిన ఏపీ బీజేపీ చీఫ్.. రాజధాని మార్చడం వల్ల రాష్ట్రానికి కొత్తగా ఒరిగేదేమీ లేదన్నారు.

తాను ఏనాడూ టీడీపీలో సభ్యురాలిగా లేనన్నారు పురంధేశ్వరి. విభజన హామీల సమయంలో తన సూచనలను పక్కనబెట్టడం వల్లే కాంగ్రెస్‌కు రాజీనామా చేశానన్నారు. జాతీయ పార్టీలో ఉండాలన్న యోచన వల్లే బీజేపీలో చేరానన్నారు పురంధేశ్వరి..

పొత్తులపై - అప్పులపై ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఏమంటున్నారు ? ఇలా ఎన్నో విషయాలపై బీజేపీ చీఫ్ పురంధేశ్వరి టీవీ9 క్రాస్‌ఫైర్‌లో మాట్లాడారు. లైవ్ సోమవారం సాయంత్రం 7 గంటలకు ప్రారంభం కానుంది. ఏపీలో రాజకీయాలు వేడెక్కుతున్న వేళ పురంధేశ్వరి వ్యాఖ్యలు ఎలా ప్రభావితం చేయనున్నాయి.. రాజకీయ పరిణామాలు ఏ విధంగా మారనున్నాయి.. అనేది తెలియనుంది.

# విశాఖ సమాచారమ్

మంగళవారం 08-08-2023


## సత్కర్మ నీతిసూత్రం

మనసు చిత్రమైంది. అప్రమత్తంగా లేనప్పుడు ఆలోచనలను వక్రమార్గం పట్టిస్తుంది. దృఢ సంకల్పంతో కఠోర తపస్సులో నిమగ్నమైన విశ్వామిత్రుడిని సైతం చలింపజేసి పక్కదారి పట్టించింది.

ఈ సృష్టిలో ఎలా జన్మించాం. ప్రాణమంటే ఏమిటి, ఎలా శరీరంగా రూపొందుతుంది? ఏ విధంగా మాయమై దేహాన్ని కట్టెగా మారుస్తుంది? ఇవన్నీ మానవజాతికి అంతుపట్టని ప్రశ్నలు. వీటికి సమాధానాలు పొందాలని యోగులు, మేధావులు, సాధకులు యుగయుగాల నుంచి ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. మనకు తెలియని, అనుభవంలోకి రాని జనన మరణాలకన్నా ముఖ్యమైంది. తెలుసుకోవలసింది. మనసును గురించి జీవించినంత కాలం ఇది మనతోటే, మనలోనే ఉన్నట్టు ఉంటుంది. కాని, గాలిలాగా అదృశ్య సర్వవ్యాపి. ఉనికి లేని మనసును, దాని ఆగమ్య ప్రవాహాన్ని కనిపెట్టే సాధనం లేదు. నడిపే ఇంధనం ఏమిటో తెలియదు తనను మించినవాడు లేడని తొడలు కొట్టి, బిరుదులు తగిలించుకుని, సవాలు చేసే వాళ్లను క్షణంలో పిపీలికాలను చేస్తుంది. తాడిదన్నే వాడుంటే, దాని తలదన్నే వాడుంటాడన్న సామెత అలాపుట్టిందే.

మేధకు పదును పెట్టి ఎంత సాధించినా, ఎన్ని పరికరాలు కనిపెట్టినా ప్రకృతి వైపరీత్యాలను అరికట్టలేం. మరణానికి కారణాన్ని తెలుసుకోగలమే తప్ప, మరణాన్ని జయించలేం.

రావణాసురుడు పాలించడానికి సుందర స్వర్ణమయ లంక ఉంది. తోడబుట్టినవారు పాలనలో తోడుగా ఉన్నారు. కోరుకొన్నది క్షణంలో అమర్చే సేవాగణం ఉంది. ఒకానొక క్షణంలో రావణుడి మనసు తక్కెడ ధర్మం తప్పింది. అరాచకాన్ని అడ్డుకోలేని నిష్కల్మషమైన మనసు విభీషణుడి రూపంలో లంకను చాటింది. ఒకే ఒక తప్పు. లంకేశుణ్ణి, పరివారాన్ని, లంకను నామరూపాలు లేకుండా చేసింది.

సోదరికి పుట్టే బుడతడు తన మరణానికి కారకుడన్న మాయకు గురై కంసుడు శిశువులందర్నీ మట్టు పెట్టి చివరికి ఏమి సాధించాడు. అష్టమగర్భ సంతు శ్రీకృష్ణుడు రానే వచ్చాడు. పిడిగుద్దులతో, ముష్టిఘాతాలతో కంసుణ్ని మట్టి కరిపించాడు.

మనిషి ధర్మబద్ధంగా జీవించాలని, నీతిని అంటిపెట్టుకుని ఉండాలని శాస్త్రాల్లో చెప్పేది మనసును కోతి కాకుండా నియంత్రించడానికి. మానవజన్మకు మహోపకారంలా పూర్వులు వేదాలను, వాటి అనుబంధ ఉపనిషత్తులను గురుపరంపరగా అందించారు. సనాతన సంస్కృతిని, సంప్రదాయబద్ధ జీవిత విధానాలను రూపొందించారు. ధనానికి, అధికారానికి బానిస కాకుండా, పంకంలోని తామరలా, తామరాకు మీద నీటి బొట్టులా ఉంటూ మానవజ్యోతిగా వెలుగొందాలన్నది సత్కర్మ్య నీతిసూత్రం.

పూవు ముళ్ల తేడాను మంచి చెడు భేదాన్ని మనసు గ్రహించగలదు. అయినా ఏమీ తెలియనట్టే మనిషిని మాయాగాలానికి చిక్కుకునే చేపలా చేస్తుంది. ఊపిరి సంపక గిలగిల్లాడుతుంటే పశ్చాత్తాప పడేలా సముదాయిస్తుంది.

ఏ దేశమేగినా ఎందుకాలిడినా మనసులు వాటి మాయలు మామూలే.. మనిషి జనన మరణాల మధ్య జీవితమనే వారధి ఉంటుంది. దాని పొడవు ఎంతనేది తెలియదు. అలాంటప్పుడు మనసు పరిధిని తగ్గించుకుంటూ, బుద్ధి వైశాల్యాన్ని పెంచుకుంటూ ముందుకు సాగిపోవడమే మానవజన్మ ఉత్తమత్వం.

వంతెన చిట్టచివరన ఉన్న దేవుడు ఎదురుచూసేది, చెయ్యందించేది అలాంటి జీవాత్మలకే అన్నది మోక్ష సిద్ధాంతం.

## చేనేత కార్మికులకు జిల్లా కలెక్టర్ సత్కారం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుందని జిల్లా కలెక్టర్ డా ఏ.మల్లికార్జున పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కాకానినగర్‌కు చెందిన చేనేత కార్మికుడు కొనపల చినబాబు, పద్మనాభం, మండలానికి చెందిన నక్కిన భోగేశ్వరరావులను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో చేనేత జౌళిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పద్మ, డెవలప్‌మెంట్ ఆఫీసర్ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంటల సాగుపై శిక్షణ కార్యక్రమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలో గల కూండ్రం రైతు భరోసా కార్యాలయంలో విశాఖ వ్యవసాయ సాంకేతిక సంస్థ ఏపీఎంఏ వారి సౌజన్యంతో డివిజనల్ వ్యవసాయ అధికారి ఎం.రామారావు అధ్యక్షతన ఆర్ బి కే వ్యవసాయ సలహా మండలి సభ్యులకి పంటల సాగు పై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా అనకాపల్లిమండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు పాల్గొన్నారు .ఎంపీపీ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఈ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు మరింత ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేసే విధంగా ఈ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఖరీఫ్ సీజన్ కు అవసరమగు వరి విత్తనాలు రైతు భరోసా కేంద్రాల ద్వారా సరఫరా చేసి ఉన్నారని తెలుపుతూ ఖరీఫ్ కాలంలో అవసరమగు అన్ని ఎరువులు ఆర్ బి కే ల ద్వారా అందుబాటులో ఉంచాలని, ఈ ఖరీఫ్ సీజన్లో ఎరువులు కి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. మైక్రో ఇరిగేషన్ పథకం గ్రిప్ ఇరిగేషన్ స్ప్రింకర్లు రాయితీ పై ఉన్నాయి అని కావలసిన రైతులు అందరూ రైతు భరోసా కేంద్రంలో రైతు పేరు నమోదు చేసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ ఖరీఫ్ సీజన్ నందు పంట నమోదు కార్యక్రమం ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా చేయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ వ్యవసాయ అధికారి ఏమ్ రామారావు, రైతు శిక్షణ కేంద్రం ఏడి శ్రీధర్ , వ్యవసాయ శాస్త్రవేత్త రామలక్ష్మి, ఎంపీడీవో కేవీ నరసింహారావు, యుఓపిఆర్డి కే ధర్మారావు,మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మొల్లి అప్పారావు ,మండల వ్యవసాయ అధికారి పి రంగాచారి , ఏవో విజేత, గ్రామ వైయస్సార్సీపి అధ్యక్షులు సేనాపతి పెంటారావు, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్, ఎలమంచిలి రమణ, బొబ్బరి శ్రీను, సత్యేశ్వర ప్రసాద్ లక్ష్మి, గ్రామ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యలమంచిలి రాంబాబు, మండల కో ఆప్షన్ సభ్యులు బొండా అప్పలరాజు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బంధువులకు కీర్తన అప్పగింత



కీర్తన



రావులపాలెం: కోనసీమ జిల్లా రావులపాలెంలో గౌతమి గోదావరి వంతెన వద్ద రక్షించిన బాలిక కీర్తనను.. ఆమె తల్లి తరపు బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. నదిలో గల్లంతైన తల్లి సుహాసిని, ఏడాది చిన్నారి జెర్సీ కోసం గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయన్నారు. వీరిని నదిలోకి తోసేసి పరారైన నిందితుడు సురేష్ కోసం మరో బృందం గాలిస్తున్నట్లు ఎస్పీ శ్రీధర్ వివరించారు.

గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన పుప్పాల సుహాసిని(36) భర్తతో విభేదాలతో విడిపోయింది. కూలిపని చేసుకుంటూ కుమార్తె కీర్తనతో కలిసి ఉంటోంది. ఈ క్రమంలో ఆమెకు రెండేళ్ల క్రితం ప్రకాశం జిల్లా దర్శికి చెందిన ఉలవ సురేష్‌తో పరిచయం ఏర్పడడంతో ఆయనతో సహజీవనం చేస్తోంది. వీరికి జెర్సీ జన్మించింది. ఇటీవల సురేష్, సుహాసిని మధ్య విభేదాలు తలెత్తాయి. దీంతో ఆమెను, పిల్లలను ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని సురేష్ పథకం పన్నాడు.

రాజమహేంద్రవరంలో దుస్తులు కొందామంటూ ముగ్గురినీ తీసుకొని కారులో బయలుదేరాడు. రాత్రంతా వివిధ ప్రాంతాల్లో తిప్పి రావులపాలెంలోని గౌతమి పాత వంతెనవద్దకు తీసుకొచ్చాడు. అక్కడ సెల్ఫీ తీసుకుందామని చెప్పి పిల్లలతో సహా రెయిలింగ్ వద్ద పిట్టగోడపై నిలబెట్టాడు. తర్వాత ఒక్కసారిగా వారందరినీ నదిలోకి తోసేసి కారు ఎక్కి పరారయ్యాడు. సుహాసిని, జెర్సీ నదిలో పడిపోగా.. కీర్తన వంతెన పక్కగా వేసిన కేబుల్ పైపు చేతికి అందడంతో దానికి గట్టిగా పట్టుకుంది. ఒకచేత్తో పట్టు తప్పిపోకుండా పైపు పట్టుకుని వేలాడుతూనే మెల్లగా మరో చేత్తో ఫోన్ బయటకు తీసి.. కింద పడిపోకుండా జాగ్రత్తగా పట్టుకుని.. 100 నంబరుకు కాల్ చేసి తానున్న పరిస్థితిని తెలిపింది. వెంటనే రావులపాలెం ఎస్.ఐ. వెంకటరమణ సిబ్బందితో కలిసి అక్కడకు చేరుకుని బాలికను రక్షించారు. చిన్నారిని రక్షించిన పోలీసులను ఎస్పీ శ్రీధర్ అభినందించారు.

## చంద్రబాబు విధ్వంసకాండ వైఖరికి వ్యతిరేఖంగా నిరసన కార్యక్రమం నిర్వహించిన కె.కె రాజు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాయలసీమ ప్రాజెక్టుల సందర్శన పేరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడంతో పాటు ఇటీవలే పుంగనూరులో జరిగిన విధ్వంసకాండకు కారకుడైన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల వైఖరిని వ్యతిరేకిస్తూ సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధి తాటిచెట్లపాలెం జాతీయ రహదారి జంక్షన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,స్టాండింగ్ కమిటీ మెంబర్లు చల్లా రజని%డ%ఈశ్వర రావు,కంటిపాము కామేశ్వరి,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి,ఆళ్ల లీలావతి, శ్రీనివాసరావు,వి.ప్రసాద్,కె.వి.యన్ శశికళ,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు,వార్డు అధ్యక్షులు పైడి రమణ,పి.సునీత,కె.పి రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాసరావు,మాజీ కార్పొరేటర్లు జి.వి రమణి,డైరెక్టర్లు పైడి శ్రీను, రాయుడు శ్రీను,యన్.రవి కుమార్, ప్రసాద్,పాండవ శ్రీను,కాయిత వెంకటలక్ష్మి,జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు కృపా,రాధ,సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు,సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు,మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 41 వ వార్డులో సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిన గోడి వెంకట్



**కాకినాడ (విశాఖ సమాచారమ్):** 41 డివిజన్‌లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే శ్రీ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి గారు ఆదేశాలు మేరకు వైకాపా నాయకులు గోడి వెంకట్ ప్రతి రోజూ పలు వీధుల్లో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఓలేటి వారి వీధి లో చెట్టు కొమ్మలు విరిగి రోడ్డు పై వాలడంతో అక్కడ ప్రజలకు ఇబ్బందిగా ఉండటాన్ని గమనించి మున్సిపల్ కార్పొరేషన్ డయల్ యువర్ కమిషనర్ (జగనన్నకు చెబుదాం )కార్యక్రమంలో కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్ళి చెట్టు కొమ్మలు తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు కార్యక్రమంలో స్థానికలు కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరంలో 111 మందికి వైద్య పరీక్షలు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చొరవతో గాయిత్రి విద్యా పరిషత్ ఆసుపత్రి మరియు జి-ట్రైబల్ వారి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడినది. బిపి, షుగర్, కంటి పరీక్షలు, ఇసిజి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. కలెక్‌దరేట్‌లో ఉన్న వివిద విభాగాలు సిబ్బంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. 111 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. స్థానిక గిరిజనులకు వైద్య శిబిరంలో వైద్య సేవలను అందించారు.

**వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్య నిపుణులు**

గాయిత్రి వైద్య విద్యా సంస్థలకు చెందిన పలువురు వైద్య నిపుణులు ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించారు. మెడికల్ సూపరిండెంట్ జనరల్ సర్జరీ డా. ఎ.రంగారావు , జనరల్ మెడిసిన్ డా. వి. ధర్మారావు, గుండె మరియు క్షయ నివారణ వైద్య నిపుణులు డా. సి.రాఘవేంద్ర.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ప్రొఫెసర్ కె. ఎస్. బోస్, డా. ఎ.సాయిరూప్, డా. జి.సూర్య ప్రకాష్, డా.లక్ష్మి నారాయణ, మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


**విశాఖ సమాచారమ్**

ప్రతులకు, ప్రకటనలకు

సెల్: 9393949345

8247526179


## ప్రజల్లో దేశభక్తిని ప్రేరేపించేందుకే నాభూమి - నాదేశం



**విజయనగరం:** ప్రజల్లో దేశభక్తిని ప్రేరేపించేందుకు, వారిని ఉత్తేజ పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో నాభూమి - నాదేశం కార్యక్రమాన్ని ఆగష్టు 9వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందని జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ మయూర్ అశోక్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేసిన వీరులను, త్యాగధనులను స్మరించుకునేందుకు జిల్లాలో, గ్రామగ్రామాన, పట్టణాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో 9 నుంచి 15వ తేదీ వరకు నేలతల్లికి నమస్కారం - వీరులకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించి వారికి ఘన నివాళులు అర్పించనున్నట్టు చెప్పారు. కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ ఆ గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమర యోధులు, వీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శిలాఫలకాలను ఏర్పాటు చేయాలన్నారు. వీటిని వీలైనంత వరకు అమృత సరోవర్ చెరువులు, నీటివనరులు వున్న ట్యాంక్ బండ్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలన్నారు. ఈ శిలాఫలకంలో ఆ గ్రామం నుంచి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వారందరి పేర్లను పొందుపరచాలని ఆదేశించారు.

వీరులకు వందనం పేరుతో సమరయోధుల కుటుంబాలకు చెందిన వ్యక్తులను, దేశరక్షణ లో ప్రాణాలర్పించిన, త్యాగాలు చేసిన వీర సైనికులను, ప్రజారక్షణలో ప్రాణాలర్పించిన పోలీసులను వారి కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా సత్కరించుకునేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

దీనితోపాటు ఐదు అంశాలపై ఆయా గ్రామాలపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించాలని పేర్కొన్నారు. దేశాభివృద్ధి, వలసవాద భావనల తొలగింపు, మన మూలాల గొప్పదనం చాటడం, సమైక్యత, పౌరులమధ్య విధుల పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యంగా యీ ప్రతిజ్ఞ వుండాలన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం లభించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా ప్రతి గ్రామంలో, పట్టణంలో కనీసం 75 మొక్కలతో అమృత వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. దీర్ఘకాలం వుండే మొక్కలను చెరువు గట్లపై, కాలువ గట్లపై నాటాలన్నారు.

మండలపరిషత్ అభివృద్ధి అధికారులు మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారని, ప్రతి గ్రామానికి ఒక సమన్వయకర్తను నియమించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

ఆగష్టు 16 నుంచి 20వరకు నగర పాలకసంస్థలు, అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నిర్వహిస్తామన్నారు.

ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ రాజ్‌కుమార్, డిఇఓ లింగేశ్వరరెడ్డి, సెట్విజ్ సిఇఓ రాంగోపాల్, యూత్ ఆఫీసర్ ఉజ్వల్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి మజ్జి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ ఫీవర్



వర్షాకాలంలో దోమలు పెరుగుతాయని, ముఖ్యంగా డెంగ్యూ సమస్య ఎక్కువ అవుతున్నందున ఈ దోమల నివారణ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి అంటున్నారు. ముఖ్యంగా జ్వరం వచ్చి మూడు రోజులైనా జ్వరం లక్షణాలు తగ్గకపోతే డెంగ్యూ పరీక్ష చేయించుకోవాలని, లేకుంటే ప్రాణాపాయమే.

డెంగ్యూ లక్షణాలు: తీవ్ర జ్వరం, చలి జ్వరం, చాలా తలనొప్పి, కళ్లలో నొప్పి, పొత్తి కడుపు నొప్పి, వాంతులు, బాగా అలసిపోవడం, ఆకలి లేకపోవడం, చర్మంపై బొబ్బలు కనిపిస్తాయి.

**ఈ రకమైన లక్షణాలు కనిపిస్తే, తక్షణ చికిత్స అవసరం**

విపరీతమైన వాంతులు, వికారం, వాంతిలో రక్తం, పొత్తి కడుపు నొప్పి, దవడలలో రక్తస్రావం, రక్తపోటు చాలా పడిపోతుంది, మూర్ఛ.



**డెంగ్యూ పరీక్షలు ఎప్పుడు చేయించుకోవాలి?**

మీ లక్షణాలు చూసి డాక్టర్‌కి డెంగ్యూ అని అనుమానం వస్తే డెంగ్యూ టెస్ట్ చేయమని చెబుతారు. జ్వరం వచ్చి ఇంట్లో వ ం ద ు ల ు వాడుతుంటే, పైన పేర్కొన్న లక్షణాలు ఉంటే వెంటనే హాస్పి టల్‌కి తరలించి డెం గ్యూ టెస్ట్ చేయిం చుకోవాలి.

**డెంగ్యూ పరీక్షను 2 విధాలుగా చేయవచ్చు**

**ప్రత్యక్ష పరీక్ష:** డెంగ్యూ PCR పరీక్ష RT-PCR పద్ధతిని ఉపయోగించి చేయబడుతుంది. ప్రత్యక్ష పరీక్షలో: ఇది ELISA సాంకేతికతను ఉపయోగించి ఇవ్వబడుతుంది. ప్రత్యక్ష పరీక్ష ద్వారా డెంగ్యూ వ్యాధిని ముందుగానే గుర్తించవచ్చు. లక్షణాలు కనిపించిన 5 రోజులలోపు ఇది చేయాలి. కానీ 7 రోజుల తర్వాత నెగెటివ్ వచ్చే అవకాశం ఉంది.

జ్వరం వచ్చిన 5 రోజుల తర్వాత డెంగ్యూ లక్షణాలు ఉంటే మీకు డెంగ్యూ ఇన్ఫెక్షన్ ఉందా లేదా? ఇది హిమోగ్లోబిన్ యాంటీబాడీ పరీక్ష ద్వారా జరుగుతుంది.

**డెంగ్యూ నివారణకు నివారణే పరిష్కారం**

మీరు డెంగ్యూను నివారించాలనుకుంటే దోమ కాటును నివారించండి. ఇది దోమల ద్వారా సంక్రమించే వ్యాధి కాబట్టి, డెంగ్యూ ప్రబలంగా ఉన్న ప్రాంతాల్లో దోమ కాటుకు దూరంగా ఉండండి.

# ఉలవలతో ఆరోగ్య ప్రయోజనాలు



పప్పుధాన్యాలు శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో బాగా సహాయపడుతాయి. పప్పు దినుసులను రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే శరీరానికి కావల్సిన వివిధ రకాల పోషకాలు అందడంతో పాటు శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.

అందులో కందిపప్పు, పెసరపప్పు, శెనగపప్పు ఎక్కువగా తీసుకుంటాం. అయితే వీటన్నింటి కంటే ఉలవల్లో ఎక్కువ పోషకాలు ఉన్నాయని మీకు తెలుసా? ఉలవలు క్రీస్తు పూర్వం 2000 నుండి ప్రజలు తింటున్నారు. ఇది ఆఫ్రికా మరియు ఆసియాకు చెందిన పప్పుదినుసు. ఈ చిన్న బ్రౌన్ పప్పులో ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి.

ఇది కాకుండా, ఇందులో కార్బోహైడ్రేట్లు, ఖనిజాలు, కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్, ఫైబర్, పాలీఫెనాల్స్ మరియు ఫ్లేవనాయిడ్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. వర్షాకాలం మరియు చలికాలంలో ఈ పప్పు తీసుకోవడం వల్ల శరీరం వెచ్చగా ఉంటుంది.

ఉలవలను అనేక రకాలుగా వండుకోవచ్చు. ఉలవచారు, ఉలవలు మొలకల చారు, ఉలవలు ఉడికించి తాలింపు ఎక్కువగా తింటారు. దీన్ని ఎలా తీసుకున్నా పప్పులో ఉండే పోషకాలు శరీరానికి అందుతాయి. వారానికి ఒకసారి వీటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాలు క్రింద ఉన్నాయి.

1.బరువు తగ్గడంలో సహాయపడుతుంది పప్పులో ఫైబర్ మరియు ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. బరువు తగ్గించే ప్రక్రియలో ఈ రెండూ ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఇందులోని కొన్ని గుణాలు చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి, శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. ఈ పప్పులోని పీచు జీర్ణవ్యవస్థ చాలా కాలం పాటు బాగా పనిచేసేలా చేస్తుంది.

ప్రొటీన్ ఆకలి హార్మోన్లను తగ్గిస్తుంది, తక్కువ తినమని మిమ్మల్ని ప్రేరేపిస్తుంది మరియు బరువు తగ్గడంలో సహాయపడుతుంది. అది కూడా త్వరగా శరీర బరువు తగ్గాలంటే జీలకర్ర పొడిని మరిగించి వడపోసిన నీళ్లలో కలిపి రోజుకు 2 సార్లు ఖాళీ కడుపుతో తాగాలి.

2. రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది చాలా మంచిది. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది మరియు ఇన్సులిన్ నిరోధకతను కూడా తగ్గిస్తుంది. దీనిని ఉడకబెట్టి తినవచ్చు లేదా మొలకెత్త వచ్చు మరియు ఖాళీ కడుపుతో తినవచ్చు.

3. కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది పప్పులో లిపిడ్లు మరియు ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతాయి. ఇది శరీరం నుండి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగిస్తుంది కాబట్టి, గుండెకు దారితీసే రక్తనాళాలలో కొలెస్ట్రాల్ పేరుకుపోయే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అందుకోసం నిద్రకు ఉపక్రమించే ముందు ఒక గుప్పెడు పప్పును నీటిలో నానబెట్టి, తర్వాత వాటిని ఉడకబెట్టి, మరుసటి రోజు ఖాళీ కడుపుతో తినండి.

4. బహిష్టు సమస్యలు నయమవుతాయి బహిష్టు సమయంలో అధిక రక్తస్రావం అయితే, మీరు కోలు తినవలసి ఉంటుంది. పప్పులో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల శరీరంలో బ్లడ్ లెవల్స్ మెయింటైన్ చేయడంలో సహాయపడుతుంది. ఇది యోని చికాకు మరియు దుర్వాసనతో కూడిన ఉత్సర్గను నయం చేయడంలో కూడా సహాయపడుతుంది.

అందుకోసం గుప్పెడు పప్పును ఒక కప్పు నీటిలో రాత్రంతా నానబెట్టి, మరుసటి రోజు ఉదయం కుక్కర్‌లో ఉడికించి ఆ నీటిని తాగాలి. ఇలా రోజుకి 3 సార్లు తాగితే ఈ సమస్యలన్నీ మాయమవుతాయి.

5. స్పెర్మ్ కౌంట్‌ను పెంచుతుంది పప్పులలో కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ మరియు అమైనో ఆమ్లాలు గణనీయమైన మొత్తంలో ఉంటాయి. పురుషులలో స్పెర్మ్ కౌంట్ పెరగడానికి ఈ పోషకాలన్నీ అవసరం.

ఎందుకంటే ఇవన్నీ పురుష పునరుత్పత్తి అవయవంలో రక్త ప్రవాహాన్ని పెంచుతాయి మరియు స్పెర్మ్ ఉత్పత్తిని మెరుగుపరుస్తాయి. ఇది మరియు ఇందులో ఉండే అమైనో ఆమ్లాలు ఎంజైమ్‌ల కార్యకలాపాలను పెంచి స్పెర్మ్‌ల ఉత్పత్తిని పెంచుతాయి.

6.కాలేయ పనితీరును మెరుగుపరుస్తుంది పప్పులను నానబెట్టి పచ్చిగా తింటే, ఫ్లేవనాయిడ్లు మరియు పాలీఫెనాల్స్ వంటి అవసరమైన మొక్కల ఆధారిత పోషకాలు పూర్తిగా లభిస్తాయి. ఇవన్నీ కాలేయాన్ని రక్షించే హెపాటోప్రొటెక్టివ్ లక్షణాలను కలిగి ఉంటాయి.

మరియు ఇవి పిత్తాశయాన్ని స్థిరీకరించడంలో సహాయపడతాయి. ప్రధానంగా పప్పు దినుసులను క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చుకోవడం వల్ల రక్తం శుద్ధి అవుతుంది మరియు శరీరంలోని అవాంఛిత టాక్సిన్స్ తొలగిపోతాయి.

7. కిడ్నీలో రాళ్లను కరిగిస్తుంది బకవీట్‌లో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కిడ్నీలో రాళ్లను కరిగించి బయటకు పంపి కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా నిరోధిస్తాయి. కాబట్టి మీకు కిడ్నీలో రాళ్లు ఉంటే, పప్పుతో సూప్ తయారు చేసి, క్రమం తప్పకుండా తాగండి. మీరు త్వరలో మంచి ఫలితాలను చూస్తారు.

# పుదీనాతో మెరిసే వదనం



చర్మ సంరక్షణ కోసం పుదీనాను ఉపయోగించడం గురించి మీరు ఎప్పుడైనా ఆలోచించారా? పుదీనా ఆహారంలో మాత్రమే కాకుండా చర్మం మరియు జుట్టు సంరక్షణలో కూడా ఉపయోగించే ఒక అద్భుత పదార్థం. ఇది మీ శరీరం, చర్మం మరియు జుట్టుకు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. పుదీనా జీర్ణక్రియలో సహాయపడుతుంది మరియు ఎసిడిటీని తొలగిస్తుంది. నిర్దిష్ట ఫైటోకెమికల్స్ ఉనికి పుదీనా ఆకుల యొక్క చికిత్సా ప్రయోజనాలకు కారణమవుతుంది. ఈ ఫ్లేవనాయిడ్లు, ఫినాల్స్ మరియు కెరోటినాయిడ్లు సహజంగా లభించే యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలు మీ చర్మానికి అద్భుతాలు చేస్తాయి. జిడ్డు చర్మం ఉన్నవారు మొటిమలు వచ్చే అవకాశం ఉంది. ఈ సమస్యను కూడా ఎఫెక్టివ్ గా తొలగిస్తుంది.

పుదీనా ఆకుల యొక్క శక్తివంతమైన శోథ నిరోధక ప్రభావాలు పొడి, దురద చర్మం మరియు కోతలు, గాయాలు మరియు దోమల కాటులను సమర్థవంతంగా నయం చేస్తాయి.పుదీనా యొక్క ఈ అద్భుతమైన ప్రయోజనాల గురించి ఇప్పుడు మీరు తెలుసుకోబోతున్నారు. మెరిసే చర్మం కోసం దీన్ని ఉపయోగించే కొన్ని అద్భుతమైన మార్గాలు ఇక్కడ ఉన్నాయి.

**పుదీనా మరియు అరటిపండు ఫేస్ ప్యాక్**

అరటిపండ్లలో విటమిన్లు, పొటాషియం, అమైనో ఆమ్లాలు, జింక్ మరియు చర్మానికి పోషణ మరియు తేమను అందించే ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అవి డ్యామేజ్‌ని నివారిస్తాయి మరియు మొటిమల మచ్చలను కవర్ చేస్తాయి. ఈ ఫేస్ ప్యాక్‌లో పుదీనా ఉంటుంది. ఇది చర్మం యొక్క ఆరోగ్యాన్ని మరియు స్థితిస్థాపకతను మెరుగుపరుస్తుంది, ఇది మెరుస్తూ ఉంటుంది.

**ఎలా ఉపయోగించాలి?:** పండిన అరటి పండు తొక్క తీసి ముక్కలుగా కోయాలి. వాటికి కొన్ని పుదీనా ఆకులను వేసి మెత్తగా రుబ్బాలి. ఈ ప్యాక్‌ను ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల పాటు ఉంచి, చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి.

**పుదీనా టోనర్:** మీ ముఖం నిస్తేజంగా మరియు అలసిపోయిన చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చేందుకు పుదీనా టోనర్ ఒక పర్ఫెక్ట్ హెూం రెమెడీ. ఇది మీ చర్మాన్ని పునరుజ్జీవింపజేసి కాంతివంతం చేస్తుంది.

**ఎలా ఉపయోగించాలి?:** ఒక కప్పు పుదీనా ఆకులను తరిగి పక్కన పెట్టుకుని పుదీనా టోనర్‌ని తయారు చేసుకోవాలి. ఒకటిన్నర కప్పుల నీటిని మరిగించి, తరిగిన పుదీనా ఆకులను వేసి, మూతతో కప్పి, మంటను ఆపివేయండి. నీరు చల్లారిన తర్వాత, దానిని వడకట్టి శుభ్రమైన, పొడి బాటిల్‌లో నిల్వ చేసి టోనర్‌గా ఉపయోగించండి.

**పుదీనా మరియు ముల్తానీ మిట్టి:** చర్మానికి అనుకూలమైన పదార్థాలతో సమృద్ధిగా ఉన్న ముల్తానీ మిట్టి వేసవి మరియు వర్షాకాలం వల్ల వచ్చే మొటిమలు మరియు మచ్చలను తగ్గించడంలో ప్రయోజనకరంగా ఉంటుంది. చమురును నియంత్రించడానికి ఇది ఉత్తమమైన ఉత్పత్తులలో ఒకటి. ముల్తానీ మిట్టిని పుదీనా ఆకులతో కలిపి తింటే రెట్టింపు ప్రయోజనాలు లభిస్తాయి. ఈ పుదీనా ఫేస్ ప్యాక్ మీ చర్మానికి పోషణనిస్తుంది మరియు అదనపు జిడ్డును తొలగిస్తుంది. ఇది మీ చర్మం యొక్క తేమ సమతుల్యతను పునరుద్ధరించడంలో సహాయపడే తేనె మరియు పెరుగును కలిగి ఉంటుంది.

**ఎలా ఉపయోగించాలి?:** ఒక టీస్పూన్ పెరుగులో ఒక టీస్పూన్ ముల్తానీ మిట్టి కలపాలి. పుదీనా ఆకులను గ్రైండ్ చేసి అందులో వేయాలి. కొన్ని చుక్కల తేనె వేసి అన్నింటినీ బాగా కలపాలి. ఈ ఫేస్ ప్యాక్‌ని మీ ముఖంపై 15 నిమిషాల పాటు అప్లై చేయండి. అప్పుడు, మీ ముఖాన్ని నీటితో కడగాలి.

**పుదీనా మరియు రోజ్‌వాటర్ సీరం:** ఎర్రబడిన చర్మాన్ని ఓదార్పు చేయడానికి ఉత్తమమైన పదార్థాలలో ఒకటి రోజ్ వాటర్. మరోవైపు, గ్లిజరిన్ యొక్క మాయిశ్చరైజింగ్ లక్షణాల ద్వారా మీ చర్మం యొక్క రూపాన్ని మెరుగుపరుస్తుంది. పుదీనా ఆకులు మొటిమలను నయం చేయడంలో సహాయపడతాయి మరియు వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తాయి. మీరు ఈ పదార్థాలన్నింటినీ మిళితం చేసినప్పుడు, మీరు ఏదైనా చర్మ సమస్యకు ఆచరణాత్మకంగా చికిత్స చేయగల శక్తివంతమైన ఫేస్ సీరమ్‌ను సృష్టించవచ్చు. ఈ లైట్ ఫేస్ సీరమ్ యొక్క రోజువారీ ఉపయోగం ఆరోగ్యకరమైన, సమస్య లేని చర్మాన్ని నిర్వహించడానికి సిఫార్సు చేయబడింది.

**ఎలా ఉపయోగించాలి?** 8-10 పుదీనా ఆకులను పేస్ట్‌లా గ్రైండ్ చేసి, ఆ పేస్ట్‌ను గాజు పాత్రకు బదిలీ చేయండి. దానికి 10 మి.లీ రోజ్ వాటర్ కలపండి. దానికి 7-8 చుక్కల గ్లిజరిన్ వేసి బాగా కలపాలి. మిశ్రమాన్ని శీతలీకరించండి మరియు అన్నింటినీ కలిపి ఉంచండి. మరుసటి రోజు కంటెంట్‌లను వడకట్టి, అన్నింటినీ శుభ్రమైన సీసాలోకి బదిలీ చేయండి. మీ చర్మం చికాకుగా మరియు పొడిగా అనిపించినప్పుడల్లా ఈ సీరమ్‌ను మీ ముఖంపై స్ప్రే చేసుకోండి.

# పరమ ఏకాదశి రోజు పాటించవలసిన నియమాలు



పరమ ఏకాదశి రోజున సాధకులు పూజలు చేయకూడదు, దానాలు చేయకూడదు.

ఈ రోజున తెల్లవారుజామున లేచి పూజ చేసి మధ్యాహ్నం నిద్రపోకండి. ఏకాదశి నాడు మధ్యాహ్న నిద్ర నిషిద్ధం. ఏకాదశి తిథి నాడు నల్లని వస్త్రాలు ధరించవద్దు. ఈ రంగు ప్రతికూలతకు సంకేతం. దీని వల్ల దేవతలు కోపించి వ్రతం చేసిన ఫలం దక్కదు. ఏకాదశి వ్రతాన్ని ఆచరించే వ్యక్తులు ఇతరుల ఇంటి నుండి నీరు, పండ్లు లేదా ఆహారం తీసుకోకూడదు. మీ ఉపవాసాన్ని నాశనం చేస్తుంది. మీరు వేరొకరి ఇంటి నుండి ఏదైనా తీసుకుంటే, బదులుగా మీరు వారికి ఏదైనా ఇవ్వాలి. ఉపవాసం పాటించలేని వారు ఈ రోజు ఆహార పానీయాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఈ రోజు మాంసాహారం, మద్యం సేవించకూడదు. ఈ రోజున కామము, క్రోధము మరియు అసూయలను విడిచిపెట్టాలి.

ప్రతి నెల ఏకాదశి రోజున ప్రతినెలా ఏకాదశి వ్రతం పాటిస్తారు. హిందూమతంలో ఈ ఉపవాసానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. మరోవైపు శ్రావణ మాసంలో వచ్చే ఏకాదశి రోజున పరమ ఏకాదశి ఉపవాసం పాటిస్తారు. ఈ రోజున శ్రీమహావిష్ణువును పూజించడం వల్ల సుఖసంతోషాలు, ఐశ్వర్యం పెరుగుతాయని నమ్ముతారు. దీనితో పాటు పుణ్య ఫలాలు కూడా లభిస్తాయి.

హిందూ క్యాలెండర్ ప్రకారం శ్రావణ అధిక మాసంలోని కృష్ణపక్ష ఏకాదశి రోజున పరమ ఏకాదశి ఉపవాసం పాటిస్తారు. మూడు సంవత్సరాలకు ఒకసారి ఈ ఉపవాసం ఆచరిస్తారు. ఈ సంవత్సరం పరమ ఏకాదశి వ్రతం ఆగస్టు 12, శనివారం నాడు ఆచరించబడుతుంది. ఈ రోజున భక్తులు కొన్ని ప్రత్యేక విషయాలపై శ్రద్ధ వహించాలి. మరియు ఉపవాస సమయంలో పాటించాల్సిన కొన్ని నియమాలు ఉన్నాయి.

ఆ రోజు మనుషులు ఖచ్చితంగా కొన్ని తప్పులు చేస్తారు. కానీ ఈ పరమ ఏకాదశి పూజ మరియు ఉపవాసం సమయంలో పొరపాట్లు జరిగితే, అది మనపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. అష్టక్కు పరమ ఏకాదశి వ్రతంలో ఏమి చేయాలి? ఏం చేయకూడదో తెలుసుకుందాం.

**పరమ ఏకాదశి నాడు ఈ పని చేయండి!**

పరమ ఏకాదశి నాడు పేదలకు ఆహారం, డబ్బు లేదా బట్టలు దానం చేయండి. ఇలా చేయడం వల్ల పుణ్యఫలం లభిస్తుంది. అలాగే ఈ రోజున ఒక ప్రత్యేక గీతాన్ని పఠించి సాయంత్రం రావి చెట్టు క్రింద దీపం వెలిగించండి. ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలు వస్తాయి. పరమ ఏకాదశి రోజున పూజలు చేసి ఉపవాసం ఉంటే ఈ విషయాల పట్ల జాగ్రత్త వహించండి. ఎలాంటి పొరపాటు జరగకుండా చూసుకోవాలి.

# పచ్చి కొబ్బరిలో పోషకాలు



చాలా మంది కొబ్బరి నీళ్లను తాగేందుకు ఇష్టపడతారు కానీ పచ్చి కొబ్బరిని పట్టించుకోరు. నిజానికి కొబ్బరి నీళ్లతో ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అన్నే ప్రయోజనాలు. పచ్చి కొబ్బరితో కూడా ఉన్నాయి. ఎందుకంటే పచ్చికొబ్బరిలో కాపర్, సెలీనియం, పొటాషియం, మెగ్నీషియం, జింక్, ఫోలేట్, విటమిన్ సి, థయామిన్ వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇంకా యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు కూడా ఉన్నాయి.

పచ్చి కొబ్బరి ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరం. ఇందులో కొలెస్ట్రాల్‌ని తగ్గించే గుణాలు ఉన్నందున గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

ఫైబర్ కంటెట్‌ని అధికంగా కలిగిన పచ్చి కొబ్బరి జీర్ణ సమ్యలను నిరోధిస్తుంది. అలాగే జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది.

పచ్చికొబ్బరిలోని విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి. ఫలితంగా సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ కలుగుతుంది.

ఇంకా ఐరన్‌కి మంచి మూలంగా ఉన్న పచ్చికొబ్బరి రక్తహీనతను అరికట్టడంలో కూడా సహాయపడుతుంది. ఇంకా హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరుస్తుంది.

ఇందులోని విటమిన్ బి ప్రశాంతమైన నిద్రకు ఉపయోగపడుతుంది. అలాగే నిద్రలేమి సమస్యను నివారిస్తుంది. ఆదనంగా ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

# ఆరోగ్యం అంటూ పచ్చివి తింటున్నారా



కొందరు పచ్చిగా తినాలని మార్కెట్లో లభించే అన్ని కూరగాయలను కడిగి అలానే తింటూ ఉంటారు. అది అస్సలు మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందులో ఆకుకూ రలు, కూరగాయలను అస్సలు పచ్చివిగా తనవద్దని సూచిస్తున్నారు. పాలకూర, క్యాబేజీ మొదలైన వాటిని సలాడ్ చేయడానికి పచ్చిగా ఉపయోగి స్తారు. కానీ కొన్ని ఆహారాలు, ముఖ్యంగా కూరగాయలు, పచ్చిగా తింటే మీ ఆరోగ్యానికి మరింత హాని కలిగిస్తాయి.

పచ్చిగా తినే పండ్లు, కూరగా యలు చాలా ఉన్నాయి. వీటికి బదులుగా ఈ పండ్లను పచ్చిగా కొందరు ఆరోగ్యం కోసం తింటారు. కానీ అన్ని కూరగాయలను పచ్చిగా తినకూడదు.

* పాలకూర, క్యాబేజీ మొదలైన వాటిని సలాడ్ చేయడానికి పచ్చిగానే ఉపయోగిస్తారు. కానీ కొన్ని కూరగాయలు, పచ్చిగా తింటే మీ ఆరోగ్యం మరింత ఆందోళనకరంగా మారుతుంది.

* వండిన బంగాళదుంపలు కొద్దిగా పచ్చిగా ఉంటున్నాయా? తినకుండా పారేయండి. బంగాళదుంప పచ్చిగా ఉంటే తినకపోవడమే మంచిది. ఇది గ్యాస్, గుండెల్లో మంట, అపానవాయువు వంటి సమస్యలను కలిగిస్తుంది.

* కాలీఫ్లవర్, క్యాబేజీ, మొలకలు వంటి పచ్చి కూరగాయలను తినవద్దు. దీని వల్ల గ్యాస్ సమస్యలు తలెత్తుతాయి. అలాగే ఇలాంటి కూరగాయలను పచ్చిగా తినడం వల్ల థైరాయిడ్ సమస్యలు వస్తాయి.

* పుట్టగొడుగులను పచ్చిగా అస్సలు తినకండి. పుట్టగొడుగులను బాగా ఉడికించాలి. పుట్టగొడుగులలో అధిక మొత్తంలో పొటాషియం ఉంటుంది. కాబట్టి బాగా ఉడికించకపోతే అవి మీ శరీరానికి హానికరంగా మారుతాయి. పుట్టగొడుగులను కూడా ఉడికించే ముందు బాగా కడగాలి.

* వంకాయ బాగా వేయించారా లేదా? వంకాయ కొద్దిగా పచ్చిగా ఉంటే, మీరు వివిధ సమస్యలను ఎదుర్కోవచ్చు. జీర్ణక్రియ సమస్యలు రావచ్చు. వాంతులు, కడుపునొప్పి, తల తిరగడం వంటివి రావచ్చు.

* నూడిల్స్‌లో బీన్స్ వేస్తుంటారు, బీన్స్ సరిగ్గా ఉడికించకపోతే శరీరానికి తీవ్రమైన హాని కలిగిస్తుంది. బీన్స్‌లో అమైనో ఆమ్లాలు ఉంటాయి. పచ్చి బీన్స్ తినడం వల్ల శరీరంలో టాక్సిన్స్ స్థాయి పెరుగుతుంది.

రాజ్మా వండడానికి ముందు సుమారు 10-12 గంటల పాటు నీటిలో నానబెట్టాలి. తద్వారా రాజ్మా బాగా ఉడికిపోతుంది. ఒక్కొక్క రాజ్మా గింజ కూడా పచ్చిగా తింటూ అది జీర్ణం కాకుండా అనేక సమస్యలు తెచ్చిపెడుతుంది.

## పురందేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన పోలే శాంతి



యన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కంటెస్టెడ్ ఎంఎల్ఏ పోలే శాంతి కుటుంబ సమేతంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతాపార్టీ నూతన అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిని కలిశారు. నియోజకవర్గం లోని పలు రాజకీయ అంశాలను ఆమె దృష్టికి తీసుకు వెళ్లి చర్చించారు. భవిష్యత్‌లో పార్టీ బలోపేతానికి ఎలాంటి అడుగులు వేయాలనే దానిపై వారి సలహాలను సూచనలను తీసుకున్నారు. ఆమెను కలిసిన వారిలో భారతీయ జనతా పార్టీ తిరువూరు పట్టణ మాజీ అధ్యక్షులు నాగుబండి ప్రభాకరరావు ఉన్నారు.

## నూతనోత్సాహాన్ని నింపిన 'శ్రావణ లక్ష్మి' ర్యాంప్‌వాక్





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** క్వీన్స్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో శ్రావణ లక్ష్మి పేరుతో నిర్వహించిన సంప్రదాయ రాంప్ వాక్ విశాఖ వాసులను విశేషంగా అలరించింది. సీఎమ్ఆర్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన సంప్రదాయ రాంప్‌వాక్ షోలో విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, ఒరిస్సా నుంచి హాజరైన పలువురు వివాహితులు మిసెస్ శ్రావణ లక్ష్మి విభాగంలో సంప్రదాయ చీరకట్టుతో, యువతులు మిస్ శ్రావణ లక్ష్మి విభాగంలో పరికిణీ ఓణీలతో రాంప్ పై నడుస్తూ అదరహో అనిపించారు. ముందుగా ప్రార్థన గీతానికి చిన్నారి మళ్ల సాహితి తన నృత్యప్రదర్శనతో ఆహుతులను మైమరపించింది. వైష్ణవి, దివ్యవాణిలు చేసిన నృత్య ప్రదర్శన కూడా అందరినీ ఆకట్టుకుంది. ముఖ్య అతిధులు జడ్పీటీసీ అనురాధ, సీనియర్ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి, రమా సత్యనారాయణలతో కలిసి క్వీన్స్ ఈవెంట్స్ నిర్వాహకురాలు మోదవలస ఉషారాణి జ్యోతి ప్రజ్వలన చేసారు. మిసెస్ శ్రావణ లక్ష్మి విభాగంలో రాంప్ పై వాక్ చేసిన అనంతరం లక్ష్మీదేవి, శ్రావణ మాసం, పసుపు కుంకుమ, తాంబూలం తదితర అంశాలపై మహిళలు వివరించిన తీరు ఎంతగానో ఆకట్టుకుంది. న్యాయ నిర్ణేతలుగా పైడి రజని, సంగీత, సౌజన్య, లక్ష్మి, శాంతి ప్రియ వ్యవహరించిన ఈ రాంప్ వాక్ లో మిసెస్ శ్రావణలక్ష్మి విజేతగా స్వర్ణలత, రన్నర్‌లుగా ఉషారాణి, మనోరమ, గిరిజ నిలిచారు. మిస్ శ్రావణ లక్ష్మి విభాగంలో విజేతగా మనస్విని, రన్నర్‌లుగా వైష్ణవి, ఆశ, తమన్నా నిలిచారు. విజేతలకు అతిధుల చేతుల మీదుగా నగదు బహుమతి, జ్ఞాపికలు అందచేశారు. ఈ సందర్భంగా మోదవలస ఉషారాణి మాట్లాడుతూ మహిళలలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడమే లక్ష్యంగా శ్రావణ లక్ష్మి కార్యక్రమం గత రెండేళ్లుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలను ప్రోత్సహిస్తూ సంప్రదాయ వాక్ షోలు నిర్వహిస్తున్న ఉషారాణిని ముఖ్య అతిధులు అభినందించారు. అనంతరం కార్యక్రమానికి స్పాన్సర్‌లుగా వ్యవహరించిన పూర్వి కలెక్షన్స్, పీ డెంటల్, న్యూ పేస్ స్టూడియో, మీడియా పార్టనర్‌గా వ్యవహరించిన వైజాగ్ విజన్ ప్రతినిధులను నిర్వాహకురాలు ఉషారాణి ఘనంగా సత్కరించి జ్ఞాపికలు బహుకరించారు.

## పంటల ఎదుగుదలకు మీనామృతం దోహదపడుతుంది



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని కుంచంగి గ్రామంలో సుందరయ్యపేట యూనిట్‌లో రొంగలి వాని పాలెం, కుంచంగి గ్రామాల రైతు భరోసా కేంద్రం వద్ద మీనామృతం తయారు చేశారు. ఈ మీనామృతం పంటల ఎదుగుదల పోషకాలు అందుబాటు చీడపీడల నివారణ కొరకు ఉపయోగపడుతుందని సుందరయ్య పేట యూనిటీ ఇన్చార్జి కరణం వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయవి భాగంలో పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రభుత్వ దేవాలయాలకు సరఫరా చేయబడును మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ సిరసపల్లి అప్పలరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లెల నాగలక్ష్మి నాగేశ్వరరావు , రెండు గ్రామాల ఐసి ఆర్పిలు, గ్రామ గృహ సారధి మరియు కుంచంగి గ్రామ సంఘ ఓబి పోలిన వరహా వెంకటలక్ష్మి పాల్గొన్నారు. ఎల్. సత్య రావు, ఐ సి ఆర్ పి లు కే.కుమారి, వీరవతి, హేమలత, ఐ.బి.ఐ.సి.ఆర్.పిలు పాల్గొన్నారు.

## ఆగస్టు 9న ఆదివాసి హక్కుల దినంగా జరపాలి

**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** ఈనెల ఒకటో తేదీ నుండి 10 తేదీ వరకు ఆదివాసి హక్కుల దినోత్సవంగా రాష్ట్ర వ్యాప్తంగా జరపాలని ఆదివాసి గిరిజన సంఘం పిలుపు మేరకు, అరకువేలి మండలం సరభగుడ గ్రామంలో మండల నాయకులు కె.మగ్గన్న అధ్యక్షతన ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివాసి గిరిజన సంఘం జెండాను ఆవిష్కరించారు.

ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బాలదేవ్ మాట్లాడుతూ ఆదివాసి హక్కులు, చట్టాలు, సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు ప్రపంచ ఐక్యరాజ్య సమితి డిక్లరేషన్ చేసి నేటికి 29 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ భారతదేశంలో ప్రభుత్వాలు అమలుకు నిరాకరిస్తున్నాయని, ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

దేశంలో 700 ఆదివాసి తెగలు 75 ఆదిమ జాతి తెగల హక్కులు గుర్తించేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం నిరాకరిస్తోందని, అడవులపై ఆదివాసులు సాధించిన హక్కులు తొలగించి కార్పొరేట్ కంపెనీలకు ప్రవేశం కల్పిస్తోందని, స్వాతంత్రం వచ్చి 76 ఏళ్ళు దాటినా ఆదివాసులకు తిండి కోసం వలసలు, విద్య, వైద్య సదుపాయాలు, ఉపాధి అవకాశాలు లేకుండా దుర్భర జీవితం అనుభవిస్తున్నారని, ఆదివాసి దినోత్సవం రోజున ఆదివాసి హక్కుల దినంగా జరపాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో ఆదివాసులపై జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యగా బోయ/వాల్మీకులకు ఎస్టీ జాబిలల్లో చేరుస్తామని అసెంబ్లీ తీర్మానం చేసి పార్లమెంట్లో ఒత్తిడి తీసుకురావడం ఎంత వరకు సమజసమని ప్రశ్నించారు. 20 రకాల ప్రభుత్వ శాఖలో ఉద్యోగ, ఉపాధి కల్పించే జీవో నెంబర్ 3ని రద్దుచేసి మూడు సంవత్సరాలు గడుస్తున్నా పార్లమెంట్లో కనీసం మాట్లాడకపోవడం ఆదివాసులపై వైసీపీ ప్రభుత్వ కపట ప్రేమ బయట పడిందని, రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసులకు తీవ్ర నష్టం జరుగుతున్న ప్రభుత్వం పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తోందని అన్నారు. తక్షణమే జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి, అనంతగిరి మండలాల్లో వందల గ్రామాల ఆదివాసులను జల సమాధి చేసే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం అనుమతులు రద్దు చేయాలని ఆదివాసి హక్కులు చట్టాలు అమలు చేయాలని సంస్కృతి సాంప్రదాయాలు కాపాడాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు కిల్లో సహాదేవ్, పి.రాము, కిల్లో కేశవ, మహేష్, కార్తీక్, సాయి, లక్ష్మణ్, విష్ణు, కళ్యాణ్, రాంబాబు, కొండబాబు, కొర్ర ప్రస్సన తదితరులు పాల్గొన్నారు.

## సూర్యనారాయణ 9వ వర్ధంతి సందర్భంగా సిఐటియు ఘననివాళి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సిఐటియు పూర్వ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కా. సూర్యనారాయణ 9వ వర్ధంతి సందర్భంగా జగదాంబ సిఐటియు ఆఫీస్‌లో సంతాప సభ కా. ఆర్.కె.ఎస్.వి.కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సంతాప సభలో సిఐటియు సీనియర్ నాయకులు వై.రాజు మాట్లాడుతూ సూర్యనారాయణ మరణం కార్మికోద్యమానికి తీరని లోటన్నారు. విద్యార్థి ఉద్యమం నుండి కార్మిక నాయకుడుగా, సిపిఎం పార్టీ జిల్లా ముఖ్య నాయకుడుగా సూర్యనారాయణ ఎదిగారన్నారు. ఎన్నో ప్రజా ఉద్యమాలకు ముఖ్యంగా గిరిజన ఉద్యమ అభివృద్ధికి ఎనలేని కృషి చేసారు అని కొనియాడారు. కెవిపిఎస్ వ్యవస్థాపక జిల్లా ప్రధాన కార్యదర్శిగా సూర్య చేసిన కృషి నేటికి మరవలేమన్నారు. భవిష్యత్ ఉద్యమ నాయకత్వం అందించాల్సిన యువకుడైన సూర్య మరణం వల్ల వచ్చిన లోటును సిఐటియు పూడ్చుకోవాలంటే యువతరం మీద ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పి.వెంకటరెడ్డి, ఎం.సుబ్బారావు, పి.మణి, యు.రాజు, నూకరాజు, కె.గణేష్, ఎం.సూరీడు, వి.భారతి తదితరులు నివాళులు అర్పించారు.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ



**తిరుపతి, (విశాఖ సమాచారమ్):** తిరుమలలో భక్తుల రద్దీ సోమవారం కూడా కొనసాగింది. టోకెన్ రహిత శ్రీవారి సర్వదర్శనం కోసం భక్తులు 25 కంపార్టుమెంట్లలో వేచి ఉన్నారు. స్వామివారి సర్వదర్శనానికి 12 గంటల సమయం పట్టింది. శ్రీవారిని 83,856 మంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీవారి హుండీ ఆదాయం 4.09 కోట్ల రూపాయలు వచ్చినట్టు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. స్వామివారికి 28,403 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## సూపర్ సిక్స్ పథకాలను వివరించిన నర్శిరెడ్డి



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను ఈ రోజు తిరువూరు మండలం, వావిలాల గ్రామ పంచాయతీ మాలపల్లిలో, తిరువూరు మండల అధ్యక్షులు వెదురు వెంకట నర్శిరెడ్డి మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంధ్ర ప్రసాద్ అధ్యక్షతన, ఇన్చార్జ్ శావల దేవదత్ తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు.

గ్రామస్థులు సమస్యలను దేవదత్ దృష్టికి తీసుకు వచ్చారు. ప్రధానంగా రోడ్ సమస్య, కాలనీ ఇళ్లు, వీధి దీపాలు.

మాలపల్లిలో చాలా కుటుంబాలు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలి అని ఆకాంక్షించారు.

అనంతరం, సెంటర్‌లో ఉన్న అన్న విగ్రహం దగ్గర, పుంగునూరులో చంద్రబాబు నాయుడు గారి మీద జరిగిన రాళ్ల దాడికి గాను, కాగడాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు.

దేవదత్ మాట్లాడుతూ, వైసీపీ కవ్వింపు చర్యలకు భయపడేది లేదు అని, సహనంతో ఉన్న తెలుగుదేశం కార్యకర్తలను రెచ్చగొడితే, తెలుగుదేశం కార్యకర్తలు తిరగబడి, వైసీపీ అల్లరి మూకలను, రౌడీలను తరిమి తరిమి కొడతారు అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మండల / గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** పుంగునూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పోలీసులపై దాడి చేయడం చంద్రబాబు నాయుడు నీచ రాజకీయానికి నిదర్శనమని గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి అన్నారు. పోలీసులపై దాడిని ఖండిస్తూ పెదగంట్యాడ ప్రధాన కూడలిలో స్థానిక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నారా చంద్రబాబు నాయుడు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో అనంతరం దీనికి సంబంధించి స్థానిక టీఎస్ఆర్ కళ్యాణ మండపంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ పదవి పోయి నాలుగేళ్ళు మూలన కూర్చున్న చంద్రబాబు నాయుడుకి మళ్లీ అధికారంలోకి రాననే భయంతో ఇటువంటి దౌర్జన్యాలు చేయడం చంద్రబాబు నాయుడుకు అలవాటే అన్నారు. ఆయన మనసు కుళ్ళు కుతంత్రాలతో నిండిందని, పదవి కోసం ఎటువంటి దారుణాలు చేయడానికి అయినా సిద్ధంగా ఉంటాడని మండిపడ్డారు. ఇటువంటి దౌర్జన్యాలు నీచ రాజకీయాలు చేస్తే ప్రజలు చూస్తే ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కార్పొరేటర్లు తిప్పలవంశి రెడ్డి, బొడ్డు నరసింహ పాత్రుడు, మహమ్మద్ ఇమ్రాన్, ఉరుకుటి చందు లతీష్, మాజీ డిసిఎంఎస్ చైర్పర్సన్ పల్లా చిన్న తల్లి వైసిపి నాయకురాలు రోజా రాణి., రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ పార్టీ ఈగలపాటి యువ శ్రీ, వివిధ వార్డుల ఇన్చార్జులు దొడ్డి రమణ, ధర్మాల శ్రీనివాస్, గంట్యాడ గురుమూర్తి. మరుడిపూడి పరదేశి.ఎస్ ఎండి గౌస్, గందేశి శ్రీనివాస్ రెడ్డి, కోమటి శీను. మంత్రి శంకర నారాయణ, సన్నీ, బ్రహ్మయ్య, సంపంగి ఈశ్వరరావు, బొడ్డ గోవిందు, ఎన్నెటి రమణ, చిత్రాడ వెంకటరమణ, ఉమాదేవి, కొయ్య భారతి ,గొందేసి ప్రభాకర్, గొందేసి మహేష్ రెడ్డి,పద్మ, గొరుసు రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పరవాడ శివాలయంలో జనసైనికుల పూజలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ జనసైనికులు చుక్క నాగు, గబ్బర్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ వారాహి యాత్రకి ఏటువంటి ఆటంకాలు, ప్రమాదాలు జరగకుండా ఈ యాత్ర దిగ్విజయంగా కొనసాగేందుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన వీర మహిళ గోన్న రమాదేవి, పెందుర్తి నియోజకవర్గం ఇన్చార్జి మోటూరు సన్యాసి నాయుడు సమక్షంలో పరవాడ శివాలయంలో పవన్ కళ్యాణ్ పేరున అభిషేకాలు, పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో పోతల వెంకటేష్, రెడ్డి నాయుడు, గుదే సంజీవ్, పైల వెంకు నాయుడు, బాలు, శ్రీను, పెంటారావు, దేవి ప్రసాద్, పైల నాయుడు జనసైని కులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లాకు చంద్రబాబు, లోకేశ్ ఏం చేశారంట?

ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రాజెక్టుల అంశంలో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు విమర్శలపై ఏపీ మంత్రి ఆదిమూలపు సురేశ్ ఘాటుగా స్పందించారు. ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధం ప్రకటించానంటూ చంద్రబాబు చెప్పుకోవడం హాస్యాస్పదమని కొట్టిపారేశారు. రైతులను మోసం చేసింది చంద్రబాబు కాదా? టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు వెలిగొండను పట్టించుకోకుండా, ఇప్పుడు మాట్లాడతారా? ప్రకాశం జిల్లాకు చంద్రబాబు, లోకేశ్ ఏంచేశారంట? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు ప్రజలు గుర్తుకు వచ్చేది కేవలం ఎన్నికలప్పుడేనని మంత్రి ఆదిమూలపు విమర్శించారు. చంద్రబాబు వ్యవస్థలపై యుద్ధం ప్రకటించారని, అలజడులు సృష్టించి ప్రయోజనం పొందాలని చూస్తున్నారని ఆరోపించారు.

## కమిషనర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ శ్రీనివాస్



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కమిషనర్‌ని 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వార్డులో గల ప్రధాన సమస్యలను వివరించారు. ముఖ్యంగా వీధిలైట్లు రిపేరు, కొత్తగా ఏర్పాటు చేయవలసిన వీధిలైట్లు, అలాగే వార్డులో టెండర్లు పూర్తయిన పనులను వెంటనే పూర్తి చేయించాలని, ఈ సంవత్సరం కొత్తగా చేయవలసిన పనులను ఆమోదించాలని, వార్డులో ముఖ్య సమస్య అగనంపూడి టోల్గేట్ వెంటనే ఎత్తివేయడానికి చర్య తీసుకోవాలని, ఇంకా అనేక సమస్యలపై ఆయనకు వివరించారు.

# చేనేత వస్త్రాలు ఆరోగ్యకరం





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** చేనేత వస్త్రాలు ధరించినట్లయితే సమ శీతోష్ణస్థితి కలిగించి దేహానికి ఆరోగ్యాన్ని సమకూర్చుతాయని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శనను నర్సీపట్నం ఎమ్మెల్యే పి.ఉమాశంకర్ గణేష్ తో కలిసి ఆయన ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో భాగంగా 1905సం.లో విదేశీ వస్త్రాలను బహిష్కరిస్తూ స్వదేశీ వస్త్రాలను ప్రోత్సహించే ఉద్దేశంతో స్వదేశీ ఉద్యమం నిర్వహించబడిందని, ఆ సందర్భాన్ని పురస్కరించు 2015వ సం. నుండి గౌ. ప్రధాన మంత్రి ప్రతి సంవత్సరం ఆగస్టు 7 తేదీన జాతీయ చేనేత దినోత్సవం గా ప్రకటించినట్లు చెప్పారు. చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం నేతన్న నేస్తం లాంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆప్కో సహాయ సంచాలకులు మురళీకృష్ణ మాట్లాడుతూ మన దేశంలో ప్రాచీన కాలం నుండి చేనేత వస్త్రాలు తయారవుతున్నాయన్నారు. చేనేత కళాకారులు వస్త్రాల నేతల్లో అనేక రికార్డులను కూడా నెలకొల్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం అధ్యక్షులు ఎస్. సూరిబాబు, సిహెచ్. సత్యనారాయణ, అనకాపల్లి అధ్యక్షులు పంపాన సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి డి.ఈశ్వరరావు, కో ఆప్షన్ నమెంబరు కే.ప్రభావతి, వాణిజ్య విభాగం అధ్యక్షులు వానపల్లి ఈశ్వరరావు, డివో సునీల్ , రాజారత్నం ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో వందే భారత్ రైలు నిలపాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వందే భారత్ రైలును అనకాపల్లిలో నిలిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి.వి. సత్యవతమ్మ కోరారు. సోమవారం పార్లమెంట్ లో రూల్ నెంబర్ 377 లో భాగంగా మాట్లాడుతూ విన్నవించారు. తన నియోజకవర్గంలో అనకాపల్లికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. పర్యాటకంగా కూడా అభివృద్ధి చెందుతున్న జిల్లాగా చెప్పారు. నర్సీపట్నం,తుని, ఎలమంచిలి, తదితర ప్రాంతాల నుంచి నిత్యం అనేకమంది ఉద్యోగులు, విద్యార్థులు ఇతర ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటారు అన్నారు. ఈ క్రమంలో ఇక్కడి నుంచి హైదరాబాద్ - విశాఖపట్నం మధ్య రాకపోకల సాగించేవారు కూడా ఎక్కువే అన్నారు. అనకాపల్లి లో వందే భారత్ రైలుకు స్టాప్ లేకపోవడంతో ప్రయాణికులు ఆర్థికంగా, సమయ కేటాయింపులకు కూడా ఇబ్బంది పడుతున్నారన్నారు. తన నియోజకవర్గ ప్రజలు అనేకమంది ఈ సమస్యను తన దృష్టికి తీసుకురావడంతో ప్రభుత్వానికి వివరిస్తున్నట్లు వెల్లడించారు. వందే భారత్ రైలు ను అనకాపల్లి

లో ఒకటి రెండు నిమిషాల పాటు నిలిపితే వేలాది మందికి ఉపయోగకరంగా ఉంటుందని అభ్యర్థించారు.

## కాలుష్య రహిత నగరంగా విశాఖ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ నగర ప్రజలకు పిలుపునిచ్చారు.

సోమవారం వారిరువురూ నగర కాలుష్య నిర్మూలనలో భాగంగా మేయర్ తమ క్యాంపు కార్యాలయం నుండి ఆటోలో ప్రయాణించగా, కమిషనర్ సైకిల్ పై జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి చేరుకొని జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని, నగరంలో శబ్ద కాలుష్యం వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృశ్య నగర ప్రజలు సాధ్యమైనంత వరకు ప్రజా రవాణాన్ని ఉపయోగించాలని కాలుష్య రహిత వాహనాలను వినియోగించాలని ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కాలుష్య నియంత్రణకు జీవీఎంసీ ఇప్పటికే ఎన్నో చర్యలు చేపట్టిందని అందులో భాగంగా ప్రతి సోమవారం ఉద్యోగులతో పాటు అధికారులు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే కాలుష్యం నియంత్రణకు స్వచ్ఛంద సంస్థలు పరిశ్రమలు వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు సహకరించాలని కోరారు.

## ఉల్లాసంగా ఉత్సాహంగా సాగిన స్నేహితుల దినోత్సవ వేడుకలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అంతర్జాతీయ స్నేహ మాసోత్సవ వేడుకలులో. భాగంగా ఆదివారం రాత్రి బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెంటకోట కన్వెన్షన్ హాల్లో స్నేహితుల దినోత్సవ వేడుకలు ఉల్లాసంగా ఉత్సాహంగా సాగాయి. వేడుకల్లో భాగంగా బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. క్లబ్ మాజీ అధ్యక్షులు బుద్ధ రమణాజీ నూతన కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు ఒకరికి ఒకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకుని కరచలనాలు చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అంగర సూర్యారావు పురస్కార గ్రహీత బల్లమూడి రామమూర్తి స్నేహం, అయ్యప్ప స్వామి ఓవర్ స్వాముల మధ్య సంబంధాలు అంశంపై చేసిన ప్రసంగం శ్రోతల నాకట్టుకుంది. లిమ్కా బుక్ అఫ్ రికార్డ్ అవార్డు గ్రహీత పులంఖడం విజయ్ బాబు ఈలపాట, శ్రోతల హృదయాలను రంజింపజేశాయి. అలాగే ఆయన చెప్పిన జోక్స్ ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించాయి.

కార్యక్రమంలో క్లబ్బు నిర్వహించినవివిధ ఆటల్లో గెలుపొందిన విజేతలకు వంద పడకల ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ రామ్మూర్తి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవ అధ్యక్షులు పెంటకోట నరిసింగరావు,క్లబ్ చైర్మన్ పి ఎస్ అప్పారావు, క్లబ్ అధ్యక్షులు బి ఎస్ ఎం కె జోగి నాయుడు, కార్యదర్శి పెంటకోట ప్రభాకర్, కోశాధికారి బర్నికాన శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు భీమరశెట్టి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి బుద్ధ శివ,క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిల్క్ ఎక్స్‌పోలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ మహిళా జోనల్ ఇంచార్జి పీలా వెంకట లక్ష్మి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలోని ఆర్‌కె బీచ్‌రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సిల్క్ ఎక్స్‌పో 2023 కింద ఈరోజు జరిగిన ఎక్స్‌పోలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా జోనల్ ఇంచార్జి పీలా వెంకట లక్ష్మి పాల్గొన్నారు! మరియు ఈ రోజు వారు ఎక్స్‌పోలో కొన్ని పట్టు బట్టలు కొనుగోలు చేశారు.



సైన్సు చక్రవర్తి సీవీ సర్వేశ్వర శర్మ పాలకొల్లు లోని ఆదిత్య విద్యా సంస్థల లో సైన్సు టెంపర్ అనే అంశంపై విశేషమైన ప్రసంగం చేశారు.

## చంద్రయాన్-3... మరో విన్యాసాన్ని పూర్తి చేసిన ఇస్రో!



చంద్రుడిపై కాలుమోపడమే లక్ష్యంగా రోదసిలో పయనిస్తున్న భారత వ్యోమనౌక చంద్రయాన్-3 అనుకున్న లక్ష్యం దిశగా విజయవంతంగా దూసుకెళ్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే జాబిల్లి కక్ష్యలోకి ప్రవేశించింది. దీంతో చంద్రుడి ఉపరితలంపై దిగే చరిత్రాత్మక ఘట్టానికి ఈ వ్యోమనౌక మరింత చేరువైంది. తాజాగా అది జాబిల్లి ఉపరితలానికి మరింత చేరువైంది!

అవును... ఇస్రో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన చంద్రయాన్-3 మరో విన్యాసాన్ని పూర్తి చేసుకుంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలు ఆదివారం రాత్రి ఈ వ్యోమనౌకలోని ఇంజిన్ ను మండించడం ద్వారా దీని కక్ష్యను మరింత తగ్గించారు. ఫలితంగా అది చంద్రుడి ఉపరితలానికి మరింత చేరువైంది.

ఈ నేపథ్యంలో... మళ్లీ ఇలాంటి విన్యాసాన్ని ఈ నెల 9న మధ్యాహ్నం 1.00 నుంచి 2.00 గంటల మధ్య నిర్వహించనున్నారు ఇస్రో శాస్త్రవేత్తలు. ఆ తర్వాత మరో రెండుసార్లు వీటిని చేపడతారు. ఇలా దశలవారీగా వ్యోమనౌక ఎత్తును తగ్గించి.. అంతిమంగా దాన్ని చంద్రుడి చుట్టూ ఉన్న 100 కిలోమీటర్ల వృత్తాకార కక్ష్యలోకి ప్రవేశపెడతారు. అనంతరం ఈ నెల 23న ఈ వ్యోమనౌకను చంద్రుడిపైన దించుతారు.

కాగా... జూలై 14న ఆంధ్రప్రదేశ్ లోని శ్రీహరికోట నుంచి నింగిలోకి పయనమైన చంద్రయాన్-3.. వివిధ దశలు ముగించుకొని శనివారం రాత్రి చందమామ కక్ష్యలోకి ప్రవేశించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత అది భూమి చుట్టూ దశలవారీగా కక్ష్యను పెంచుకొని, ఈ నెల 1న చంద్రుడిని చేరే లూనార్ ట్రాన్స్ ఫర్ ట్రాజెక్టరీలోకి ప్రవేశించింది.

ఈ క్రమంలో... అంతా సవ్యంగా ఉందనుకున్నాక ఈ నెల 17న వ్యోమనౌకలోని ఆర్బిటర్-రోవర్ మాడ్యూల్ కు ఆదేశాన్ని పంపుతుంది. ఫలితంగా అది ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి విడిపోయి, సొంతంగా చందమామను చుట్టేస్తుంది. అనంతరం ఈ నెల 23 సాయంత్రం 5.47గంటలకు ల్యాండర్-రోవర్ చంద్రుడిపై ల్యాండింగ్ కు ఉపక్రమిస్తుంది.

## సమాజ సేవలో 'విజన్' మహిళలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** లయన్స్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ గ్లోబల్ కాజ్ పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్థానిక ఆర్.అర్ నగర్ పార్క్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షురాలు మండలిక ప్రసూన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఫీడ్ ది హంగర్ కార్యక్రమంలో ప్రతి నెలా వంద కేజీల బియ్యాన్ని స్థానిక ఆశ్రమ శ్రావణికి అందజేస్తున్నామని చెప్పారు. లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నిర్దేశించిన అన్ని కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, డిస్ట్రిక్ట్‌లో లయన్స్ విజన్ క్లబ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని, వాటిని మరింతగా పెంచడానికి కృషి చేస్తున్నామని చెప్పారు.

సీనియర్ లయన్స్ సభ్యులు, ప్రముఖ ఇంజినీర్ మండలిక శాస్త్రి మాట్లాడుతూ విజన్ లయన్స్ క్లబ్‌లో సభ్యులందరూ మహిళలు కావడంతో వారు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు సత్ఫలితాలు ఇవ్వడమే కాక ఇతర లయన్స్ క్లబ్‌లకు మార్గదర్శకంగా ఉందన్నారు. విద్య, వైద్య, ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అభినందనీయమని కొనియాడారు. లయన్స్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ముంజులూరి విశ్వేశ్వరరావు సతీమణి రమాసుందరి కూడా ఈ క్లబ్‌లో సభ్యురాలిగా కొనసాగుతున్నారని చెప్పారు. అందరి సూచనలు, సహకారాలతో విజన్ లయన్స్ క్లబ్ భవిష్యత్‌లో అనేక కార్యక్రమాలను చేపడుతుందన్న ఆకాంక్షను వ్యక్తం చేసారు.

కార్యక్రమంలో విజన్ క్లబ్ కోశాధికారి బులుసు శ్రీవాణి, నాగిరెడ్డి లక్ష్మి, డాక్టర్ కె.హైమావతి, అజ్జరపు రాజేశ్వరి, జోనల్ చైర్‌పర్సన్ గణేష్ ప్రసాద్, రీజనల్ చైర్‌పర్సన్ శ్రీదేవి, మీనాక్షి, డాక్టర్ జయలక్ష్మితో పాటు ఆర్.ఆర్.నగర్ కాలని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎం.పి సత్యవతమ్మ కృషి తో అనకాపల్లి రైల్వేస్టేషన్ కు మహర్దశ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో, పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి.వి. సత్యవతమ్మ కృషి వలన, కేంద్ర ప్రభుత్వ అమృత్ భారత్ స్టేషన్ యోజనలో 508 స్టేషన్ల ఆధునీకరణలో భాగంగా అనకాపల్లి రైల్వే స్టేషన్ కు 27కోట్లు రావటంతో, అనకాపల్లి రైల్వేస్టేషన్ కు మహర్దశ పట్టిందని, ఎం.పి. సత్యవతికి, వైసిపి నాయకులు సూరిశెట్టి రమణ అప్పారావు అభినందనలు తెలిపి,హర్షం వ్యక్తంచేశారు. పురాతన చరిత్ర గల బొజ్జన్న కొండ అభివృద్ధికి 13 కోట్లుతో పాటు, పార్లమెంటు సభ్యురాలుగా బాధ్యతలు తీసుకున్న నాటి నుండి అనకాపల్లి రైల్వేస్టేషన్ పై దృష్టి పెట్టి, పలు పర్యాయాలు పార్లమెంటు లో ప్రస్తావించి, గతంలో ఎక్సెలేటర్, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలకు తెచ్చిన నిధులు గాక, ప్రస్తుతం రైల్వే స్టేషన్ ఆధునీకరణకు, 27 కోట్లు రప్పించిన ఘనతసత్యవతమ్మ కే చెందుతుంది అన్నారు.అనకాపల్లి జిల్లాఅయిన తర్వాత, అనకాపల్లి రైల్వేస్టేషన్ ఆవశ్యకత పెరిగిందని, మాడుగుల, చోడవరం, చింతపల్లి, పాడేరు తదితర ప్రాంతాల వారు అనకాపల్లి స్టేషన్ నుంచి దూరప్రయాణాలు చేస్తున్నారని దానికి తగ్గట్టుగా ఆధునీకరణ, అందరికీ సౌకర్యవంతంగా ఉండేలా నిర్మాణం చేయాలని, రైల్వే అధికారులను,రమణ అప్పారావు కోరారు.ముఖ్యంగా ఏసీ విశ్రాంతి హాలు,సులభ్ కాంప్లెక్స్, కంపార్ట్మెంట్ కు, ప్లాట్‌ఫారం కు గ్యాప్ లేకుండా నిర్మాణం, పార్శిల్ సర్వీస్ కు పెద్ద గది,దూరప్రాంతాల వారికి రిటైరింగ్ రూంలు, వైఫై సౌకర్యం, మెట్లకు

ఇరువైపులా లిఫ్ట్ సౌకర్యం, స్వచ్ఛమైన మంచినీరు, సరియైన ఫుడ్‌కోర్టు, సీనియర్ సిటిజన్స్‌కు వీల్‌చైర్ సౌకర్యం, విశాలమైన టికెట్ బుకింగ్ కౌంటర్ లతో మొత్తం స్టేషన్ రూపురేఖలు మార్చాలని రమణ అప్పారావు కోరారు.

అనకాపల్లి బెల్లంకు ప్రసిద్ధి బెల్లం ఉత్పత్తులు, నక్కపల్లి లక్కబొమ్మలు, చేనేత వస్త్రాల విక్రయాలకు స్టేషన్ ఆధునీకరణ లో, స్థానం కల్పించాలని రమణ అప్పారావు కోరారు.

## చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం



**విజయనగరం:** చేనేత కార్మికులకు అన్ని విధాలా అండగా నిలిచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికే దక్కిందని, జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు కొనియాడారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని సోమవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్వజన ఆసుపత్రి జంక్షన్ నుంచి కలెక్టరేట్ వరకు హేండలూమ్ వాక్ నిర్వహించారు. కలెక్టరేట్ ఆడిటోరియం వద్ద చేనేత వస్త్ర ప్రదర్శన శాలను, జెడ్‌పి ఛైర్మన్ ప్రారంభించారు. జిల్లా అధికారులు, సిబ్బంది చేనేత వస్త్రాలను ధరించారు. చేనేత వస్త్రాల ప్రాశస్త్యాన్ని పాఠశాలల్లో విద్యార్థులకు వివరించారు. పలువురు నేత కార్మికులను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో, చేనేత కార్మికుల కష్టాలను తెలుసుకొని, అధికారంలోకి వచ్చిన వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేశారని చెప్పారు. గత ప్రభుత్వాలు పట్టించుకోని, నేత కార్మికులను ఎన్నో పథకాలతో ఆదుకున్నారని అన్నారు. దీనిలో భాగంగా వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం క్రింద ప్రతీఏటా రూ.24,000 చొప్పున జిల్లాలోని 3,595 మందికి చెల్లించడం జరిగిందన్నారు. అలాగే ముద్ర పథకం క్రింద రూ.50వేలు నుంచి రూ.5లక్షలు వరకు రుణాలను, సొసైటీలకు డిసిసిబి ద్వారా రుణాలను ఇప్పించడం జరుగుతోందని అన్నారు. ముఖ్యంగా నేత వృత్తిదారులకు 50 ఏళ్లు నిండితే చాలు పింఛను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ఈ విధంగా జిల్లాలో 3,165 మంది నేతన్నలు చేనేత పింఛన్ పొందుతున్నారని తెలిపారు.

సుదీర్ఘకాలంగా వృత్తిని కొనసాగిస్తున్న సీనియర్ చేనేత కార్మికులు ఎం.పెంటయ్య, బల్ల ఈశ్వర్రావు, నాయుడు సత్యారావులను జెడ్‌పి ఛైర్మన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఎస్.కోట ఎంఎల్‌ఏ కడుబండి శ్రీనివాసరావు, వెలమకార్పొరేషన్ ఛైర్మన్ నెక్కల నాయుడుబాబు, డిఆర్‌ఓ ఎం.గణపతిరావు, చేనేత జౌళిశాఖ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బి.వసంతసాయి, సిబ్బంది, వివిధ చేనేత సొసైటీలు, నేత కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లాలో సర్పంచ్ లు, వార్డు సభ్యుల స్థానాల భర్తీకి ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదల

**విజయనగరం:** జిల్లాలో ఖాళీగా ఉన్న 5 సర్పంచ్, 55 వార్డు సభ్యుల స్థానాలకు ఉప ఎన్నికలు జరిపేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, ఇన్ చార్జి కలెక్టర్ మయూర్ అశోక్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ ఆదివారం షెడ్యూల్ జారీ చేశారనీ పేర్కొన్నారు.

దీనిప్రకారం అగష్టు 8వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేస్తారని, ఆరోజు ఉదయం 10-30 గంటల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారని తెలిపారు. 10వ తేదీ సాయంత్రం 5-00 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారనీ పేర్కొన్నారు. 11న నామినేషన్ల పరిశీలన వుంటుందని, 14వ తేదీ నామినేషన్ల ఉపసంహరణ కు తుది గడువుగా తెలిపారు. 19న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1-00 గంటల వరకు ఎన్నికకు పోలింగ్ జరుగుతుందన్నారు. అదే రోజు ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తారని తెలిపారు.

## జగనన్నకు చెబుదాంకు 325 వినతులు



**విజయనగరం:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజల నుంచి 325 వినతులు అందాయి. జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ మయూర్ అశోక్ వినతులు స్వీకరించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలపై 240, గ్రామ వార్డు సచివాలయం శాఖకు సంబంధించి 35, గృహనిర్మాణం కు 20, డి.ఆర్.డి.ఏ. 10, జిల్లా పంచాయతీ రాజ్ శాఖకు 10, పురపాలక శాఖకు 06, వైద్య ఆరోగ్య శాఖకు 04 వినతులు అందాయి.

## విశాఖలో స్టూడెంట్స్ వార్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలోని మద్దిలపాలెం డాక్టర్ వి.ఎస్. కృష్ణా కాలేజీ ఆవరణలో సోమవారం కొట్లాట జరిగింది. విద్యార్థులు రెండు గ్రూపులుగా విడిపోయి కొట్టుకున్నారు. ఈ నేపథ్యంలో ఒక వర్గం తరుపు నుండి బయట వ్యక్తులు రావడంతో గొడవ పెరిగింది. ఒకరినొకరు కొట్టుకోవడంతో కృష్ణా కాలేజ్ మొత్తం యుద్ధ వాతావరణం తలపించింది. కొట్లాటలో ఆరుగురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఎంవిపి పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ లంకెలపాలెం దరి ఎడుమెట్ల మర్రిపాలెం సమీపంలో రోడ్డు ప్రమాదం. ముందు వెళ్తున్న లారీని అదుపుతప్పి డీ కొట్టిన అస్ట్రో కారు. కాకినాడ నుండి విశాఖ వైపు వస్తున్న కారు. ప్రమాదం సమయంలో కారులో ఇద్దరు వ్యక్తులు ఉన్నట్లు సమాచారం. ప్రాణాలతో బయట పడ్డ కారులోని వ్యక్తులు. ఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ క్రమబద్ధీకరించిన దువ్వాడ పోలీసులు.

## జిల్లా ఎస్పీ "స్పందన" కార్యక్రమానికి 37 ఫిర్యాదులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అర్జీ దారులసమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా జిల్లా ఎస్పీ మురళీకృష్ణ ఆదేశాలు జారీ చేశారు.

"స్పందన" ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు ఎస్పీ మురళీకృష్ణ సూచించారు జిల్లా ఎస్పీ క్షతగాత్రుల యొక్క ఫిర్యాదు స్వయంగా వచ్చి స్వీకరించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు.

నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 37 ఫిర్యాదు లలో ఆస్తి తగాదాలు తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ గారు నేరుగా ఫిర్యదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఫిర్యాదు దారులుసమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా, ఎస్పీ సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్సై చక్రధర్ పాల్గొన్నారు.

## వచ్చే ప్రతి వినతినీ పరిష్కరిస్తున్న తీరును సమీక్షించాలి



**విజయనగరం:** జగనన్నకు చెబుదాంలో ప్రజల నుంచి అందే ప్రతి వినతిని క్షేత్రస్థాయిలో ఏవిధంగా పరిష్కరిస్తున్నారనే అంశంపై మండల ప్రత్యేకాధికారులు తప్పనిసరిగా సమీక్షించాలని జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు అందుతున్న వినతులు, అర్జీదారుల సమస్యలను నిర్ణీత వ్యవధిలో పరిష్కరించే రీతిలో తగిన చర్యలు తీసుకుంటున్నదీ లేనిదీ పర్యవేక్షించాలన్నారు. మండలాల్లో అధికారులతో సమావేశాలు నిర్వహించేటపుడు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జగనన్నకు చెబుదాం వినతుల పరిష్కారంపై ఇన్‌ఛార్జ్ కలెక్టర్ మయూర్ అశోక్ సోమవారం జిల్లా అధికారులతో కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో సమీక్షించారు.

గృహనిర్మాణ శాఖకు సంబంధించి వచ్చిన వినతుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టకుండానే వాటిని మూసివేసి అర్జీదారుల అసంతృప్తికి కారణమైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, షోకాజ్ నోటీసులు జారీచేయాలని గృహనిర్మాణ సంస్థ పి.డి.ని ఆదేశించారు. ప్రభుత్వ శాఖలు తమ పరిధిలోకి రాని వినతులు తమకు కేటాయించినట్లు భావిస్తే వెంటనే వాటిని సంబంధిత శాఖలకు బదిలీ చేయాలని సూచించారు. పోలీసు, మునిసిపల్, పంచాయతీరాజ్, రిజిస్ట్రేషన్లు, వైద్య ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, విద్యుత్, గ్రామీణ నీటిసరఫరా, సర్వే భూరికార్డుల శాఖ, కాలుష్యనియంత్రణ మండలి లకు సంబంధించిన వినతులపై ఇన్ చార్జ్ కలెక్టర్ సమీక్షించారు.

పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి రోడ్ల మంజూరుకోసం వచ్చిన వినతులు పరిష్కరించడంలో భాగంగా వాటికి అవసరమైన అంచనాలు రూపొందించడం, ఆమోదం పొందడం వంటి చర్యల ద్వారా అర్జీదారులకు తమ శాఖ ద్వారా చేపడుతున్న చర్యలు వివరించి అసంతృప్తిని తొలగించాలని ఆదేశించారు.

కళ్యాణమస్తు అర్హతలకు సంబంధించి నిబంధనలపై అర్జీదారులకు అవగాహన కల్పించాలని సాంఘిక సంక్షేమశాఖ అధికారులను ఆదేశించారు.

**ఉద్యోగుల వినతుల పరిష్కారంపైనా సమీక్ష**

ఇటీవల ఉద్యోగుల వినతుల స్వీకారం కోసం నిర్వహించిన ప్రత్యేక స్పందన కార్యక్రమంలో పలు శాఖల ఉద్యోగుల నుంచి అందిన వ్యక్తిగత వినతుల పరిష్కారంపై కూడా ఇన్ ఛార్జ్ కలెక్టర్ సమీక్షించారు. ప్రజా రవాణా, వ్యవసాయ శాఖలకు సంబంధించిన ఉద్యోగుల సమస్యలపై కూడా తీసుకున్న చర్యలను తెలుసుకున్నారు.

జగనన్నకు చెబుదాంలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో సోమవారం పలు వర్గాల నుంచి వినతులు అందాయి. జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ మయూర్ అశోక్, డి.ఆర్.ఓ. ఎం.గణపతిరావు, ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ, కె.ఆర్.ఆర్.సి. డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ, డిప్యూటీ కలెక్టర్‌లు పద్మలత, సుధారాణి, లావణ్య వినతులు స్వీకరించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు గ్రీవెన్స్‌లో పాల్గొన్నారు.

## ఓటర్లజాబితా తనిఖీ ప్రక్రియలో ఈ ఆర్వో మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఓటర్ల జాబితా తనిఖీ ప్రక్రియ లో ఓటరు నమోదు అధికారులు (ఈఆర్వో) ఎన్నికల సంఘం మార్గదర్శ కాలను తు.చ. తప్పకుండా పాటించాలని కాకినాడ జిల్లా ఎన్నిక అధికారి, జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరు కార్యాలయంలో ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా-2024 రూపకల్పన కార్యకలాపాలపై జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా... జాయింట్ కలెక్టరు ఎస్. ఇలక్కియతో కలసి, వివిధ నియోజకవర్గాల ఈఆర్వోలతో సమావేశం నిర్వహించారు.

జిల్లాలో గత నెల 21 నుంచి చేపట్టిన ఓటర్ల జాబితా తనిఖీ ప్రక్రియ పురోగతి, రాజకీయ పార్టీల ప్రతినిధుల భాగస్వామ్యం, ఓటర్ల సవరణ జాబితా అభ్యంతరాలు పరిష్కారం, మార్పులు, చేర్పులు ఎలక్టోరల్ రోల్స్, ఇంటి నెంబర్ తనిఖీ, మరణించిన వారి వివరాలు, వంటి అంశాలపై జిల్లా ఎన్నికల అధికారి డా. కృతికా శుక్లా..ఈఆర్వోలతో చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా రూపకల్పన నిరంతర ప్రక్రియని దీనిపై ఈఆర్ఓలు ప్రత్యేకంగా దృష్టిపెట్టాలన్నారు. జిల్లాలో ఓటర్ల జాబితా తనిఖీ ప్రక్రియలో ఈఆర్వోలు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటించాలన్నారు. ప్రధానంగా ఓటరు జాబితాలో ఓటు తొలగింపు సందర్భాల్లో తప్పనిసరిగా ఎన్నికల సంఘం నిబంధనలు సక్రమంగా అమలు చేయాలని కలెక్టరు అధికారులకు స్పష్టం చేశారు. 1400 కంటే ఎక్కువగా ఓట్లు ఉన్న పోలింగ్ బూత్ రేషనలైజేషన్ కింద మార్పులు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కొత్త ఓటర్ల నమోదుకు అధికారులు కృషి చేయాలని, ఇందుకు ఈఆర్ఓలు క్షేత్రస్థాయి బీఎల్ఓలను సమన్వయం చేసుకుని ఓటర్ల జాబితా రూపకల్పనకు కృషి చేయాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. సమావేశంలో కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్. నాగనరసింహ రావు, కెఎస్ఈజడ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ, కుడా వీసీ సుబ్బారావు, బీసీ కార్పొరేషన్ ఈడి ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మి, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎన్.వి.వి. సత్యనారాయణ, జే.సీతారామరావు, అర్బన్ తహసీల్దార్ సీతాపతి రావు, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలనుఎప్పటికప్పుడు పరిష్కరించే లా చర్యలు చేపట్టాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో అందిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం స్పందన సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమంలో జిల్లా కలెక్టరు డా. కృతికాశుక్లా.. డీఆర్వో కె.శ్రీధర్ రెడ్డి, సీపీవో పి.త్రీనాథ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డీఎస్ సునీత, సివిల్ సప్లయ్ డీఎం డీ.పుష్పమణి జిల్లా పంచాయతీ అధికారి ఆర్ విక్టర్ లతో కలిసి హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను సావధానంగా విని, అర్జీలను పరిష్కారించవలసిందిగా ఆయా శాఖల అధికారులను కలెక్టరు కృతికా శుక్లా ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం-440 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికాశుక్లా మాట్లాడుతూ ప్రజల సమస్యల్ని సత్వరమే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం ఇచ్చే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఒకే అంశంపై పదే పదే అర్జీలు నమోదు కాకుండా అధికారులు దృష్టి పెట్టాలని కలెక్టరు డా. కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ స్కీం కోసం జిల్లా కలెక్టర్ ను కలిసిన జర్నలిస్టులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లాలో అక్రిడేషన్లు పొందిన జర్నలిస్టులు అందరికీ జర్నలిస్ట్ హెల్త్ స్కీముకు సంబంధించిన ప్రీమియం, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) ఫండ్స్ నుంచి చెల్లించమని కోరుతూ, జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి కి, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే ) ప్రతినిధి బృందం సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, వినతి పత్రాన్ని అందించడం జరిగింది. తప్పనిసరిగా సహకరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇటీవల డాక్టరేట్ పొందిన జిల్లా కలెక్టర్ గారిని, ఏపీయూడబ్ల్యూజే తరఫున సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం రాంబాబు, జిల్లా అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు స్వామి, ప్రధాన కార్యదర్శి జోగి నాయుడు, జర్నలిస్టులు కే చంద్ర రావు ,కే.చంద్రశేఖర్, మల్ల భాస్కర్, శ్రీనివాస్,రమణాజీ లు పాల్గొన్నారు.

## మీషో పరిశ్రమ మొదటి మైలురాయిని అధిగమించి, లాభాలు బాట పట్టిన మొదటి భారతీయ ఇ-కామర్స్ సంస్థగా రూపొందినది

**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలోని ఏకైక నిజమైన ఈ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన మీషో, లాభదాయకంగా మారిన భారతదేశంలో మొట్టమొదటి క్షితిజ సమాంతర ఈ-కామర్స్ కంపెనీగా అవతరించిన చారిత్రాత్మక విజయాన్ని ప్రకటించింది. ఈ మైలురాయి క్షణం భారతీయ ఇ-కామర్స్ ల్యాండ్‌స్కేప్‌లో ట్రయల్‌బ్లేజర్‌గా దాని స్థానాన్ని పటిష్టం చేయడమే కాకుండా మీషో యొక్క వినూత్న వ్యాపార నమూనాకు బలమైన ధృవీకరణగా కూడా పనిచేస్తుంది. కంపెనీ తన అన్ని విభాగాలు మరియు వర్గాలలో అన్ని ఖర్చులను (ESOPతో సహా) కలుపుతూ ఏకీకృత PAT స్థాయిలో లాభదాయకతను సాధించింది. గత సంవత్సరం లాభదాయకత కోసం దాని ప్రతిష్టాత్మక మార్గాన్ని ప్రారంభించిన మీషో జూలై 23 నాటికి ఊహించిన కాలక్రమం కంటే ముందుగానే ఈ పరిశ్రమ-మొదటి ఫీట్‌ను సాధించింది.

గత 12 నెలల్లో, మీషో అసాధారణమైన వృద్ధిని సాధించింది, ఆర్డర్ వాల్యూమ్‌లు 43% పెరిగాయి, ఇది ఒక బిలియన్ ఆర్డర్‌లకు చేరుకుంది. 85% ఆర్డర్‌లు రిటర్నింగ్ యూజర్‌ల నుండి వచ్చాయి, బలమైన వినియోగదారు నిలుపుదలని ప్రదర్శించడం ద్వారా ఈ విజయం మరింత నొక్కిచెప్పబడింది. ఈ కాలంలో నాన్-ఫ్యాషన్ కేటగిరీలు 120% పైగా పెరిగాయి, ప్లాట్‌ఫారమ్ యొక్క విభిన్న ఆకర్షణను ప్రదర్శిస్తున్నందున మీషో యొక్క నిజమైన క్షితిజ సమాంతర స్వభావం స్పష్టంగా కనిపిస్తుంది. ముఖ్యంగా, ప్రతి వర్గం స్వతంత్ర ప్రాతిపదికన లాభదాయకంగా ఉండటంతో స్థిరమైన వృద్ధికి మీషో యొక్క నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుంది.

ఈ విజయానికి దోహదం చేస్తూ, ఆర్డర్ వాల్యూమ్‌లు మరియు మానిటైజేషన్ రేటులో గణనీయమైన పెరుగుదల కారణంగా గత 12 నెలల్లో ఆదాయం ఆకట్టుకునే విధంగా 54% పెరిగింది.

## విశాఖలో దారుణం.. వృద్ధురాలిని హత్య చేసిన వాలంటీర్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలో బంగారు గొలుసు కోసం వృద్దురాలిని వాలంటీర్ హతమార్చడం కలకలం రేపింది. పెందుర్తి నియోజకవర్గం సుజాతనగర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. 95వ వార్డు పురుషోత్తపురం పరిధిలో వాలంటీర్‌గా పనిచేస్తున్న వెంకట్ ఈ హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. హత్యకు గురయిన వృద్ధురాలు వరలక్ష్మి నిర్వహిస్తున్న షాప్‌లో గత కొంతకాలంగా పార్ట్ టైం వర్కర్‌గా కూడా వాలంటీర్ వెంకట్ పనిచేస్తున్నాడు. రాత్రి 10.30 గంటలకు వరలక్ష్మి ఇంట్లో ఉన్న సమయంలో దిండుతో ఊపిరి ఆడకుండా చేసి ప్రాణాలు తీసినట్టు తేల్చారు. హత్య చేసిన తర్వాత ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు దోచుకెళ్లినట్లు గుర్తించారు. వృద్ధురాలు ఉంటున్న అపార్ట్మెంట్ లోపలికి వచ్చి వాలంటీర్ వెంకట్ బయటికి వెళ్లిన్నట్టు సీసీ కెమెరాలో దృశ్యాలు రికార్డ్ అయ్యాయి.

## ఆస్కార్ విజేతకు బొమ్మన్ దంపతుల లీగల్ నోటీస్



ఆస్కార్ విజేత, 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' దర్శకురాలు కార్తికి గోంజాల్వేస్‌కు బొమ్మన్ - బెల్లీ దంపతులు రూ.2 కోట్ల లీగల్ నోటీస్‌ను పంపించారు. ప్రాజెక్ట్ చిత్రీకరించే సమయంలో అన్నివిధాలుగా సాయం చేస్తానంటూ కార్తికి మాటిచ్చిందని.. ఇప్పటికీ వాటిని నెరవేర్చలేదని నోటీస్‌లో వాళ్లు పేర్కొన్నట్లు తెలుస్తోంది.

ఇల్లు, వాహనం, బెల్లీ మనవరాలు చదువుకు కావాల్సిన సాయంతోపాటు సినిమాలో నటించినందుకు గానూ కలెక్షన్స్ నుంచి కొంత మొత్తాన్ని ఇస్తానని కార్తికి తమకు చెప్పారని అయితే ఆమె ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని అన్నారు. ఆస్కార్ వచ్చిన తర్వాత దేశ ప్రధాని, తమిళనాడు ముఖ్యమంత్రి నుంచి ఆమె పురస్కారాలు అందుకున్నారని.. తమకు మాత్రం మొండిచేయి చూపించారంటూ లీగల్ నోటీసులో పేర్కొన్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా, ఈ విషయంపై స్పందించమంటూ ఓ మీడియా సంస్థ బొమ్మన్‌ను సంప్రదించగా.. కేసు కోర్టులో ఉన్నందువల్ల తాను మాట్లాడాలనుకోవడం లేదని, అవసరం అయితే తమ న్యాయవాదిని సంప్రదించమని తెలిపారు.

తమిళనాడులోని ముదుమలై రిజర్వ్ ఫారెస్ట్‌లో మావటిగా పనిచేస్తున్న బెల్లీ, బొమ్మన్ దంపతుల వాస్తవ జీవనం ఆధారంగా 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' అనే లఘుచిత్రం రూపొందింది. రఘు, అమ్ము అనే రెండు అనాథ ఏనుగు పిల్లలు, వాటిని ఆదరించిన ఈ దంపతులే పాత్రధారులుగా ఈ కథ రూపుదిద్దుకుంది. దర్శకురాలు కార్తికి గోంజాల్వేస్ ఈ కథను తెరకెక్కించారు. గునీత్ మోగ్న నిర్మాత. 42 నిమిషాల నిడివి గల ఈ చిత్రం ఆస్కార్ 2023లో ఉత్తమ లఘు చిత్రంగా అవార్డు సొంతం చేసుకుంది.

అవార్డు అనంతరం కార్తికి తమను పట్టించుకోవడం లేదని బొమ్మన్ - బెల్లీ తీవ్ర ఆరోపణలు చేశారు. తమ వల్లే ఆస్కార్ వచ్చినప్పటికీ.. సన్మానసభల్లో ఆ అవార్డును పట్టుకోనివ్వలేదన్నారు. ఈ డాక్యుమెంటరీ తర్వాత ప్రశాంతత కోల్పోయామంటూ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆవేదన వ్యక్తం చేశారు. వీరి ఆరోపణలపై నిర్మాణ సంస్థ స్పందించింది. ఈ దంపతుల మాటల్లో ఎలాంటి నిజం లేదని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే వీళ్లు చిత్ర దర్శకురాలికి లీగల్ నోటీసులు పంపించడం చర్చనీయాంశమైంది.

# ఏ పి స్టెమీ ప్రాజెక్ట్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కోవిడ్ తర్వాత వైద్యరంగంలో వివిధ దురదృష్టకర సంఘటనలు జరుగుతున్నాయని, ముఖ్యంగా యువకులు గుండెపోటుకు అధికంగా గురి అవుతున్నారని జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున అన్నారు. అవి చాలా ప్రాణాంతకం గా మారుతున్నాయని చెప్పారు. దీనికి గల ఖచ్చితమైన కారణాలు కనుగొనడం కష్టంగా మారిందని ఆయన అన్నారు. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్టెమీ ప్రాజెక్ట్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించిందని అన్నారు. సోమవారం ఉదయం కేజీహెచ్ లో జరిగిన ఏ పి స్టెమీ ప్రాజెక్ట్ శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు నుండి తేది. 07.08.2023 నుండి 19.07.2023 వరకు 10 రోజుల పాటు CHC, PHCలలో వైద్యులు మరియు నర్సులు, పారామెడికల్ సిబ్బందికి AP స్టెమీ ప్రాజెక్ట్ శిక్షణ కార్యక్రమం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలను గుండె పోటు నుండి రక్షించి మరణాలను తగ్గించవచ్చని వివరించారు.

గుండెపోటు కారణంగా మరణాలను నివారించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం STEMI ప్రాజెక్ట్‌గా దీన్ని ప్రారంభించిందని అన్నారు. సుదూర ప్రాంతాలలో, గ్రామీణ సెమీ అర్బన్ ప్రాంతాలలో ఈ.సీ.జీ చేయడం ద్వారా గుండెపోటును గుర్తించడానికి వైద్యులు శిక్షణ పొందుతారని మరియు కార్డియాలజీ విభాగంలోని కార్డియాలజిస్ట్‌కు సమాచారం పంపడం ద్వారా వైద్యులు చికిత్సను సూచిస్తారన్నారు . ఆ తర్వాత సీహెచ్‌సీ పీహెచ్‌సీ వైద్యులు గుండె రక్తనాళాల్లో క్లాట్ కరిగించే మందులు ఇంట్రావీనస్ ద్వారా ఇస్తారని, అడ్డంకులు తొలగిపోయి ఛాతీ నొప్పి తగ్గుతుందన్నారు . అనంతరం వారు రోగులను కెజిహెచ్ కార్డియాలజీకి పంపడం జరుగుతుందన్నారు. ఇది హబ్ మరియు స్పోక్ మోడల్ అని ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే తమిళనాడు, కేరళ, అస్సాం , జార్ఖండ్, మహారాష్ట్ర , గోవాలలో ఉందని తెలిపారు. టెర్షియరి సంరక్షణ ఆసుపత్రులకు దూరంగా ఉన్న రోగులలో గుండెపోటు కారణంగా మరణాలను ఆపడానికి గౌరవనీయులైన ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు . క్షేత్రస్థాయిలో ఉన్న వైద్య సిబ్బందికి ఖచ్చితమైన శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రజల యొక్క ప్రాణాలను కాపాడుటకు అవకాశం ఉందని, ముందస్తుగానే గుండెపోటు నివారణ చేయుటకు వీలు కలుగుతుందని అన్నారు. కేజీహెచ్ లో ఉన్న కార్డియాలజీ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, కార్డియాలజీ విభాగం, కేజీహెచ్ ఏఎంసీ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచి ప్రాజెక్టు పనులు ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ ప్రిన్సిపాల్ డా. బుచ్చిరాజు, డా.శివానంద,సూపరింటెండెంట్ కేజీహెచ్, డా. పద్మజ డిప్యూటీ సూపరింటెండెంట్ కేజీహెచ్, డా .రాధాకృష్ణ HOD, జెనరల్ మెడిసిన్ ఏఎంసి, డీసీహెచ్ఎస్ రమేష్ కిషోర్, డా. ఆదిలక్ష్మి, ప్రొఫెసర్ HOD కార్డియాలజీ, తదితర వైద్యులు , సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్సార్ సంపూర్ణ పోషణ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు అధ్యక్షతన పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆదేశాలు మేరకు నిరుపేదల సంపూర్ణ ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వై.ఎస్.ఆర్ సంపూర్ణ పోషణ లో భాగంగా టేక్ హోమ్ రేషన్ కిట్ లను గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు , జడ్పీటీసీ పైల సన్యాసిరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ముందుగా . ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పాలనలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు మరియు బాలింతలకు సంపూర్ణ పౌష్టికాహారం అందిస్తున్నారని,మహిళల ఆరోగ్యం మరియు సంక్షేమం కోసం. వై.యస్.ఆర్.సంపూర్ణ పోషణ పథకం ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలకు 3 కేజీల ఫోర్టిఫైడ్ బియ్యం,2 కేజీల రాగిపిండి,25 కోడి గుడ్లు, 5 లీటర్ల పాలు,1 కేజీ కందిపప్పు,1 కేజీ అటుకులు,అరలీటర్ వంటనూనె,250 గ్రాముల బెల్లం,250 గ్రాముల వేరుశెనగ చిక్కి,250 గ్రాముల ఖర్జూరం అందించడం జరుగుతుంది అని గర్భిణీ స్త్రీలు సంక్షేమమే ధ్యేయంగా ఇవన్నీ అందిస్తున్నారని, ఎక్కడా కూడా నాణ్యతలో రాజీ పడకుండా అందించాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో. గెడ్డం ఉమా , వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామరావు, మండల జెసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, ఎంపీడీఓ హేమ సుందరరావు, తహసిల్దార్ కనకరావు, పరవాడ మండల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, పి.ఓ లలిత కుమారి, వై.సి.పి ముఖ్య నాయకులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.






## 50 మంది చిన్నారులకు పుస్తకాలు స్టేషనరీ అందచేసిన హెల్పింగ్ హాండ్స్ చైర్మన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 19వ వార్డ్ జాలారిపేట గ్రామానికి చెందిన గణేష్ ట్యూషన్ సెంటర్ లో ఉన్న సుమారు 50 మంది చిన్నారులకు ఆదర్శనగర్ హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ గంగా రాము పుస్తకాలు మరియు స్టేషనరీ అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాము గంగా మాట్లాడుతూ చిన్నారులు ఇంకా బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు మరియు మీ గ్రామానికి మంచి పేరు తీసుకుని రావాలని ఎన్నడూ మీకు విద్య నేర్పించిన గురువుని మరవద్దని మీరు మంచి స్థాయిలో ఉండి నలుగురికి సహాయం చేసే స్థానంలోకి రావాలని చెప్పడం జరిగింది. అలానే నాకు సహాయం చేసిన మా ప్రేమ సంస్థ అధినేత మహా ప్రస్థానం పార్టీ అధ్యక్షులు ముకుంద అన్నకి మరియు గాయత్రి మేడంకి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

## అర్జీ దారుల సంతృప్త రేటును పెంచాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి వచ్చే దరఖాస్తులు, ఫిర్యాదులను వేగంగా పరిష్కరిస్తూ అర్జీదారులు సంతృప్తి పడే విధంగా సమాధానాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన(జగనన్నకు చెబుదాం) కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు ఫిర్యాదులు స్వీకరించారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి 327 అర్జీలు వచ్చాయి. ఏ ఆర్ ఓ వెంకటరమణ దివ్యాంగులు వృద్ధులు వద్దకు వెళ్లి స్వయంగా అర్జీలు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, , డ్వామా పిడి ఈ. సందీప్ ఆర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.








**House To-let**

**Ground floor, around 1600 sft, 3 BHK portion to-let for ideal families. Beside Nandi Temple, Ushodaya to kamat Hotel road, MVP Colony, Visakhapatnam.**

Compli











VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776